ప్రజాశక్తి
ఆదివారం 21 ఏప్రిల్ 2024 1

ఎన్నికల వేళ

భలే మంచి గిరాకీ..!

- ఉపాధినిస్తున్న ప్రచారాలు
- పూలు, టపాసుల వ్యాపారులకు ఆదాయం
- ప్రచార వాహనాలకు డిమాండ్
- వాయిద్యదారులకు చేతినిండా పని

సార్వత్రిక ఎన్నికల సమరం ఉమ్మడి జిల్లాను ఊపేస్తోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు హంగు,ఆర్భాటాలతో ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. గెలుపుకోసం అభ్యర్థులు నువ్వా..నేనా అన్నట్లు పోటీ పడుతున్నారు. నామినేషన్ల ఘట్టాన్ని కూడా పెద్దఎత్తున నిర్వహించే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఓ వైపు నామినేషన్లు, మరో వైపు ప్రచారాలతో ఊరూవాడా హోరెత్తుతోంది. అభ్యర్థులు ప్రచారం, నామినేషన్ల సందర్భంగా చేస్తున్న హంగూ ఆర్భాటాలు కొందరికి ఉపాధిని కల్పిస్తున్నాయి. పూలు, పూలహారాలు, టపాసులు, బాజభజంత్రీలు, వాహనదారులకు ఎన్నికల మూలంగా పని లభిస్తోంది. అభ్యర్థులు చేస్తున్న ప్రచారాలు చిన్నపాటి వ్యాపారులకూ భలే మంచి భేరాన్ని ఇస్తున్నాయి.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఎన్నికల సమయం కావడంతో ఓటర్లను ఆకర్షించేందుకు ఆయా పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హంగు,ఆర్భాటాలు చేస్తున్నారు. ఒక పార్టీ నాయకుడు ఆరోజు వారి గ్రామంలోకి వస్తున్నారంటే అందుకు తగ్గట్టుగానే ప్రచార ఏర్పాట్లను చేస్తున్నారు. ప్రచారానికి గ్రామంలోకి వస్తున్న సమయంలో అభ్యర్థిపై పూల వర్షం కురిపిస్తున్నారు. ప్రచారం ముగించుకుని వెళ్లేంత వరకు పూలపై నడిపిస్తున్నారు. ఇందు కోసం పెద్ద ఎత్తున పూలను కొనుగోలు చేస్తున్నారు. కొందరు నాయకులైతే ఏకంగా పూల తోటలను కొనుగోలు చేసేస్తున్నారు. బారీ గజమాలలను క్రేన్ల సాయంతో అభ్యర్థికి వేస్తూ వారి అభిమానాన్ని చాటుకుంటున్నారు. ఇక బాజాభజింత్రీల వారికి కూడా ఉపాధి లభిస్తోంది. డిజే సౌండ్లతో పాటు డ్రమ్స్ వాయిద్యాలను తప్పనిసరిగా ప్రచారాల్లో ఉపయోగిస్తున్నారు. జనసమీకరణకు కోసం ఆటోలు, ఇతర వాహనాలను వినియోగిస్తుండడంతో వాహనదారులకు గిరాకీ పెరిగింది. అభ్యర్థులు కూడా వారి కాన్వాయ్ కోసం ఇన్నోవా, స్కార్పియో వంటి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. నాయకుని వద్ద తమ బలాన్ని నిరూపించుకునేందుకు గ్రామ, వార్డు నాయకులు పెద్ద ఎత్తున బలప్రదర్శన

మిగతా 3లో

ప్రచారంలో భాగంగా అనంతపురం టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న అభిమానులు

ప్రచారంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి సవితమ్మకు పూలు చల్లి స్వాగతం పలుకుతున్న మద్దతుదారులు



బాధ్యతగా ఓటేద్దాం

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

కలెక్టర్ వినోద్‌కుమార్

త్వరలో జరగబోవు పార్లమెంట్, శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఓటేయడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని 13వ తేదీన ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకొనేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఎన్నికల్లో 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులు, సర్వీసు ఓటర్లు, ఎన్నికల విధులలో పాల్గొనే పోలింగ్ సిబ్బంది ఇతర ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది తదితర విభాగాల వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఎన్నికల కమిషన్ అందుబాటులోకి తెచ్చిందన్నారు. 85 సంవత్సరములు పైబడిన వద్ధులకు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఇంటివద్దనే ఓటు వేయొచ్చన్నారు. జిల్లాలో పనిచేసే ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు, అధికారులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకునేందుకు ఫామ్ 12ను అనంతపురం జిల్లాలో పనిచేసే నియోజకవర్గం రిటర్నింగ్ అధికారికి అందజేయాలన్నారు. వాటిని సంబంధిత జిల్లాలకు పంపి ఆ జిల్లాల నుంచి పోస్టల్ బ్యాలెట్‌ను తెప్పించి అనంతపురం జిల్లాలో పెసిలిటేషన్ సెంటర్లలో వారి ఓటు హక్కును వేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.

25 నామినేషన్లు దాఖలు

- సత్యసాయిలో అసెంబ్లీ 7, పార్లమెంట్ 4..
- అనంతపురం అసెంబ్లీ 12.. పార్లమెంట్‌కు 2

వార్త 3లో

ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

హిందూపురం పార్లమెంట్ ఎన్నికల వ్యయపరిశీలకులు అమిత కుమార్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ఎన్నికల ప్రచారానికి వ్యయ పరిమితికి మించి వెచ్చించే అవకాశం ఉన్న ఆయా అభ్యర్థుల ఖర్చులపై నిరంతర నిఘా ఉంచాలని హిందూపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత కుమార్ తెలియజేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో వివిధ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల పర్యవేక్షణ, సాధారణ ఎన్నికల సన్నద్ధతపై నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి, ధర్మవరం, కదిరి నియోజకవర్గం వ్యయ పరిశీలకులు రిథమ్ భజ్వా, కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న హిందూపురం పార్లమెంట్ ఎన్నికల వ్యయపరిశీలకులు అమిత కుమార్

పి.అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి, డిఆర్ఒ కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత కుమార్ మాట్లాడుతూ ఓటర్లకు లంచం ఇచ్చే ప్రయత్నంలో నగదు, బహుమతుల పంపిణీపై సీ- విజిల్ లాంటి అప్లికేషన్ల ద్వారా ఫిర్యాదు దాఖలు చేసేలా ప్రజలను ప్రోత్సహించాలని కోరారు. స్వతంత్ర అభ్యర్థుల సహా రిజిస్టరై, గుర్తింపు పొందని రాజకీయ

మిగతా 3లో

మహిళా ప్రతినిధ్యం నామమాత్రమే..!

వార్త సిఎస్‌లో..

బీఫామ్ గుబులు..!

- టిడిపి నేతలు అమరావతి పయనం
- చివరి నిమిషంలో మారిస్తే ..?



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఎన్నికల తొలిఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఇప్పటికే ఆయా పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. వారు ఇప్పటికే నామినేషన్లు కూడా దాఖలు చేశారు. కొన్ని సీట్లలో మార్పులుండే అవకాశముందన్న ప్రచారం ఇప్పటికీ సాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలోనే నామినేషన్ల దాఖలుకు నాలుగు రోజులు మాత్రమే గడువుంది. నామినేషన్ల ఆఖరులోపు ఆయా పార్టీల తరుపున బిఫామ్‌ను అందజేయాల్సి ఉంటుంది. అది ఇస్తేనే పార్టీల తరుపున అధికారికంగా అభ్యర్థిని ఖరారు చేసినట్టవుతుంది. ఒకవేళ మార్పు చేయదలిస్తే మరో పేరు ఇస్తే అభ్యర్థి మారిపోయే అవకాశాలున్నాయి. దీనికి సమయం ఆసన్నమవడంతో మార్పు ఉండే అవకాశాలున్నాయని భావించిన ప్రాంతాల్లోని అభ్యర్థుల్లో గుబులు నెలకొంది. బిఫామ్ ఎప్పుడు ఇస్తారోనని ఎదురు చూస్తున్నారు. టిడిపి బిఫామ్‌లను అభ్యర్థులకు అందజేయడం కోసమని అమరావతి నుంచి పిలుపువచ్చింది. ఆదివారం నామినేషన

మిగతా 3లో

ఎడిపై వరల్డ్ స్కూల్‌కు ప్రభుత్వ గుర్తింపు

మాట్లాడుతున్న సి.కామేశ్వరి

అనంతపురం : ఎడిపై వరల్డ్ స్కూల్‌కు ప్రభుత్వ గుర్తింపు లభించిందని పాఠశాల ఛైర్‌పర్సన్ సి.కామేశ్వరి తెలిపారు. శనివారం సాయంత్రం రాంనగర్‌లోని ఎడిపై పాఠశాల కార్యాలయంలో డైరెక్టర్లు ప్రవీణ్, నవీన్‌తో కలిసి విలకరులతో మాట్లాడుతూ బుక్కరాయసముద్రం మండలం వడియంపేట గ్రామం సమీపంలో ఏర్పాటు చేసిన ఎడిపై వరల్డ్ పాఠశాలకు 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకూ క్లాసులు నిర్వహించేందుకు అనుమతులు, గుర్తింపు వచ్చాయన్నారు. ప్రభుత్వ గుర్తింపు రాకుండా కొంతమంది అడ్డుకునేందుకు తీవ్రంగా యత్నించారన్నారు. కానీ న్యాయం, ధర్మం ఎప్పుడైనా విజయం సాధిస్తుందన్నారు. ఇందుకు తమ పాఠశాలకు గుర్తింపు రావడమే నిదర్శమన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ ఆర్ ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

శింగనమల : మండలంలోని కల్లుమడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ఓబులరెడ్డితోపాటు 150 కుటుంబాలు శనివారం టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చా నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. అంతేగాకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వడదెబ్బ నివారణపై ర్యాలీ

బొమ్మనహాల్ : వడదెబ్బ నివారణపై శనివారం మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో ఆసుపత్రి వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు, కొబ్బరి నీళ్లు, నిమ్మకాయ రసం తీసుకోవాలన్నారు. మాంసాహారానికి దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రుక్మిణీ, నర్స్ జైనబ్బీ, నాగమణి, గోవర్ధన్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హోరెత్తిన 'అమిలినేని' ప్రచారం

కళ్యాణదుర్గం : టిడిపి అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు ఎన్నికల ప్రచారానికి జనం హోరెత్తుతున్నారు. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని మేడా వీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ప్రచారానికి మహిళలు, వ్యాపారులు సంపూర్ణంగా మద్దతు తెలిపారు.

నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు జిల్లాలోని నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నామినేషన్ కేంద్రంలోకి వెళ్లేందుకు ఎంట్రెన్స్, ఎగ్జిట్‌ల కోసం ఆర్‌ఓ కార్యాలయం చుట్టూ వంద మీటర్ల పరిధిలో ఏర్పాటు చేసిన పాయింట్లలోని బందోబస్తును ఇన్‌ఛార్జి పోలీసు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారుల ఉత్తర్వులు, ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నారు.

హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులుగా అనిల్‌కుమార్

బెలుగుప్ప : ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని రమనేపల్లి గ్రామానికి చెందిన కలప్ప అనిల్‌కుమార్ ఎన్నికైనట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడైనా మానవ హక్కుల భంగం కలిగితే తనకు సమాచారం అందించాలని అనిల్‌కుమార్ కోరారు. మానవ హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

అనంతపురం : జిల్లాలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఇందులో భాగంగా అగ్నిమాపక పరికరాలను నగరంలోని సత్యసాయి జూనియర్ కళాశాల, చైతన్య పాఠశాల, లిటిల్‌ఫ్లవర్ పాఠశాలల విద్యార్థులకు వివరించారు. అనంతరం వ్యాసరచన పోటీల విజేతలకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య శాఖ డిప్యూటీ ఆర్ఎంఒ హేమలత, జిల్లా అగ్నిమాపక అధికారి వి.శ్రీనివాసరెడ్డి, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు

నార్పల : వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చి చంద్రబాబు సిఎం అయితేనే రాష్ట్ర భవిష్యత్తు అని ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు అన్నారు. శనివారం మండలంలోని మండలం వెంకటాంపల్లి గ్రామంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అంబికా లక్ష్మీనారాయణ, బండారు శ్రావణిశ్రీ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, పిట్టు రంగారెడ్డి, వెంకటేశ్వరనాయుడు, ఎర్రినాగప్ప, రాఘవనాయుడు, ఆది, నరసింహా, ఆలం నాగార్జుననాయుడు, చంద్రబాబు, లక్ష్మీనాయుడు, జాఫర్, రాజన్న, నారాయణస్వామి, నాగేష్, కృష్ణుడు, వీసీ తిరుపాలు, టి.నారాయణస్వామి, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వీరాంజనేయులు, శంకరనారాయణ

ప్రచారంలో పాల్గొన్న వైసిపి నేతలు

ప్రజాశక్తి-శింగనమల

అందరికీ మంచి చేసే సిఎం జగనన్నపై రోజురోజుకూ ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఎం.వీరాంజనేయులు, ఎం.శంకర నారాయణ అన్నారు. శనివారం మండలంలోని చిన్నమట్లగొంది, పెద్దమట్లగొంది, ఈస్ట్.నరసాపురం, సోదనపల్లి గ్రామాల్లో 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు. ఈ మోసాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, బొమ్మన భాస్కరరెడ్డి, నరసింహారెడ్డి, కంచిరెడ్డి భాస్కరరెడ్డి, చాగంటి గురుమూర్తిరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, చిక్కెళ్ల బాలకృష్ణ, పరంధామరెడ్డి, వెంకటనారాయణ, సాయినాథ్‌రెడ్డి, పట్నం శివయ్య, రామాంజనేయులు, ఎన్‌వి.నారాయణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు కృతజ్ఞతలు

ప్రత్యేక దువా చేస్తున్న ముర్షద్ పీర్ ఖాద్రీ

ప్రజాశక్తి-కణేకల్లు

కణేకల్లు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తామని టిడిపి అధినేత చంద్రబాబు హామీ ఇచ్చినందుకు మాజీ సర్పంచి షేక్ ఫక్రుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు జన్మదినం సందర్భంగా శనివారం కణేకల్లులో జామియా మసీదు ముతవల్లి ముష్షద్ పీర్ ఖాద్రీ శనివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా షేక్ ఫక్రుద్దీన్ మాట్లాడుతూ శుక్రవారం కణేకల్లులో నిర్వహించిన ప్రజాగళం సభలో తాము అధికారంలోకి రాగానే డిగ్రీ కళాశాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబుతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కణేకల్లు, బొమ్మనహాల్ మండలాల్లో చాలామంది విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ కోసం పక్కనున్న ఉరవకొండ, రాయదుర్గం మండలాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. దీంతో వ్యయ ప్రయాసలకు తట్టుకోలేని చాలామంది విద్యార్థులు విద్యను అర్ధాంతరంగా ఆపేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన చంద్రబాబు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. తమ నాయకుడు కాలవ శ్రీనివాసులు కచ్చితంగా డిగ్రీ కళాశాలను సాధించి చరిత్రలో నిలిచిపోతారన్నారు. మండల ప్రజలు కూడా విద్యార్థుల భవిష్యత్తు కోసం టిడిపికి గెలిపించాలని కోరారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఉన్న చెర్లోపల్లి కాలనీలో వైసిపి నాయకులు శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబీ, వైసిపి పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సిబి. మంజునాథ్‌రెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి, కోనా మురళీధర్‌రెడ్డి, బేడల వెంకటరాముడు, బి.రాజ్‌కుమార్‌రెడ్డి, సివి.రంగారెడ్డి, బి.రమేష్‌రెడ్డి, ఎం.రంగస్వామి, ప్రవీణ్‌కుమార్, ఎస్.ధనుంజయ పాల్గొన్నారు.

పామిడి : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా యువ నాయకులు మంజునాథ్‌రెడ్డి శనివారం పట్టణంలోని 8, 9, 10వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జానకిరామిరెడ్డి, చెన్నకేశవరెడ్డి, సునీల్‌రెడ్డి, బోగాతి మురళీమోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పొళ్యం నారాయణరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, పార్శతీశ్‌రెడ్డి, జోజోడే కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మహిళా విభాగం అధ్యక్షురాలిగా వైజాగ్ రిబ్కా

రాయదుర్గం : వైసిపి రాయదుర్గం పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలిగా భీమనపల్లి వైజాగ్ రిబ్కాను నియమించారు. ఈమేరకు శనివారం పట్టణంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఇందుకు సంబంధించిన నియామక పత్రాలను రిబ్కాకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ రవి, రిబ్కా దంపతులు పార్టీకి చేసిన సేవలను గుర్తించి మహిళా విభాగం అధ్యక్షురాలిగా నియమించినట్లు తెలిపారు. రిబ్కా మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి బాధ్యతలు అప్పగించినందుకు సిఎం జగన్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత, జిల్లా అధ్యక్షులు బిందెల శ్రీదేవి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పామిడి వీరాంజనేయులు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పలువురు నామినేషన్ దాఖలు

శింగనమల : వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు గురువారం తన మొదటి సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారి వెన్నెల శ్రీనుకు నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసిపి మండల కన్వీనర్ చిక్కాల బాలకృష్ణ, సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, బొమ్మన భాస్కర్‌రెడ్డి శెట్టిపల్లి నర్సింహారెడ్డి, ఉల్లికల్లు సర్పంచి పరంధామరెడ్డి, వెంకట్‌నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు : వైసిపి అభ్యర్థి వై.ప్రణయ్‌రెడ్డి తరఫున వైసిపి నాయకులు వడ్ల సలీమ్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు నామినేషన్ పత్రాలను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎసి.ఎర్రిస్వామి, నాగభూషణ, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంరూరల్ : బీఎస్పీ అభ్యర్థి నాగమ్మ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. స్థానిక ఆర్డీఓ ఆర్ఓ రాణీసుష్మితకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ : పోతుల

అనంతపురం : రాప్తాడు నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న నామినేషన్ కూడా వేయనున్నట్లు తెలిపారు. సమాజంలో ఉన్న పేదలు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు ఆర్థిక ఫలాలు, రాజకీయ ప్రాధాన్యత దక్కే విధంగా పార్టీలు, ప్రభుత్వాలు పని చేయాలని 32ఏళ్లగా అనేక పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా వర్గాలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.

చెక్‌పోస్ట్ తనిఖీ

బొమ్మనహాల్ : మండలంలోని ఆంధ్ర-కర్నాటక సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టు కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెయింబవళ్లసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగినా, వాహనాలపై అనుమానం వచ్చినా వెంటనే ఎస్ఐ, సిఐలకు సమాచారం అందించాలన్నారు. అంతేకాకుండా ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.

ఎన్నికల ఏర్పాట్లపై అబ్జర్వర్ ఆరా

కళ్యాణదుర్గంరూరల్ : కళ్యాణదుర్గంలో ఎన్నికల ప్రక్రియపై అబ్జర్వర్ విలాస్ వి షిండే ఆరాతీశారు. ఈమేరకు శనివారం స్థానిక ఆర్‌ఓ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లు, నామినేషన్ ప్రక్రియను పరిశీలించి మండలాల వారీగా వివరాలను ఆర్‌ఓను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా ఎన్ని కేంద్రాలు, మౌలిక వసతులు, సమస్యాత్మక గ్రామాలు, తదితర అంశాలపై క్షుణ్ణంగా ఆరాతీశారు. ఎన్నికల నియమావళిని తూచా తప్పకుండా అమలు చేయాలని ఆదేశించారు.

యువతిని కాపాడిన పోలీసులు

అనంతపురం క్రైం : రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోబోయిన యువతిని స్థానిక పోలీసులు కాపాడారు. వివరాల్లోకి వెళ్తే.. నగరంలోని నిర్మలానందనగర్‌కు చెందిన ఓ యువతి బీటెక్ 2వ సంవత్సరం చదువుతోంది. ఈనేపథ్యంలో కళాశాలకు వెళ్లొస్తానని చెప్పి శుక్రవారం ఇంటి నుంచి వెళ్లిపోయింది. సాయంత్రమైనా తిరిగి రాకపోయేసరికి ఆందోళన చెందిన యువతి తల్లిదండ్రులు డయల్-100కు సమాచారం అందించారు. దీంతో పిసిఆర్ సి.ఐ దేవానంద్ వెంటనే అప్రమత్తమై టెక్నాలజీని వినియోగించి యువతి ఆచూకీని గుర్తించారు. యువతి గుంతకల్లు రైల్వేస్టేషన్ సమీపంలోని ట్రాక్‌పై ఉన్నట్లు గుర్తించి వెంటనే గుంతకల్లు వన్‌టౌన్ సి.ఐ రామసుబ్బయ్యకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు, బ్లూకోల్ట్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని యువతిని రక్షించారు. శనివారం ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా కుటుంబంలో తలెత్తిన చిన్నపాటి గొడవల వల్ల మనస్తాపానికి గురై యువతి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు విచారణలో వెల్లడైందని సిఐ తెలిపారు.

25 నామినేషన్లు దాఖలు

సత్యసాయిలో అసెంబ్లీ 7, పార్లమెంట్ 4..

అనంతపురం అసెంబ్లీ 12.. పార్లమెంట్‌కు 2

ప్రజాశక్తి-అనంతపురం
సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శనివారం మూడో రోజు కొనసాగింది. అనంతపురం జిల్లాలో అనంతపురం పార్లమెంట్‌కు రెండు, ఎమ్మెల్యే స్థానాలకు సంబంధించి 12 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో అనంతపురం అర్బన్ రెండు, కళ్యాణదుర్గంలో ఒకటి, రాప్తాడు మూడు, గుంతకల్లు ఒకటి, శింగనమల రెండు, తాడిపత్రి మూడు, ఉరవకొండ ఒక నామినేషన్ దాఖలయ్యాయి. రాయదుర్గం ఒకటి కూడా దాఖలవలేదు. ఇక సత్యసాయి జిల్లా పరిధిలో హిందూపురం పార్లమెంట్‌కు నాలుగు, ఎమ్మెల్యే స్థానాకులకు సంబంధించి 7 నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఇందులో మడకశిర ఒకటి, హిందూపురం రెండు, పెనుకొండ ఒకటి, ధర్మవవరం ఒకటి, కదిరి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. పుట్టపర్తికి నామినేషన్లు దాఖలవలేదు.

విధుల్లో అప్రమత్తత అవసరం

పుట్టపర్తి అర్బన్ : ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని పుట్టపర్తి, కదిరి, ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రిథమ్ భజ్వా సూచించారు. శనివారం ఉదయం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఫిర్యాదుల పర్యవేక్షణ విభాగం, ఎంసీఎంసీ, మీడియా సెంటర్లను సందర్శించి ఆయా విభాగాల నుంచి చేపట్టిన పనితీరు చర్యలను సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. ఎన్నికల ప్రచార సరళిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యానికి తావివ్వకూడదని తెలిపారు. జిల్లా ఎన్నికల నిర్వహణకు సంబంధించి టీవీ, యుూట్యూబ్ సోషల్ మీడియాల్లో వస్తున్న వివిధ ప్రసారాలపై ప్రత్యేక దష్టిని సారించాలన్నారు. అనంతరం ఎంసీఎంసీ గదిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టీవీల్లో వివిధ ఛానల్స్ ద్వారా వార్తాంశాలను కాసేపు తిలకించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి వేలాయుధం, డిఈఐఈ ఇంజినీరింగ్ అధికారి రామాంజనేయులు, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అబ్దుల్ ఖయ్యూం, కాల్ సెంటర్ నోడల్ అధికారి రామకష్ణన్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, ఏపీఆర్‌వో ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.

రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

ధర్మవరం టౌన్ : పట్టణంలోని డిఎల్ఆర్ కాలనీ సమీపంలో ఓ వ్యక్తి రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు హిందూపురం రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎర్రిస్వామి తెలిపారు. శనివారం ఉదయం రైల్వే కీమెన్ సమాచారం ఇవ్వడంతో హెడ్ కానిస్టేబుల్ సంఘటనా స్థలానికి చేరుకుని రైలు పట్టాల పక్కన పడి ఉన్న శవాన్ని పరిశీలించారు. మృతుడి పేరు రామాంజినేయులు అని, వయస్సు 55-60 ఏళ్ల మధ్య ఉంటుందని తెలిపారు. మృతదేహం వద్ద సూసైడ్ నోట్ ఉందని, అందులో తీవ్ర మానసిక ఒత్తిడితోనే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉందన్నారు. మృతుడి సమాచారం తెలిస్తే 94412 38182, 94406 27641 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని ఒకరికి గాయాలు

ధర్మవరం టౌన్ : ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని పెయింటర్ తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం రాత్రి పట్టణంలో చోటుచేసుకుంది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాలు.. ఫణీంద్ర ధర్మవరం పట్టణంలో పెయిం టర్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. శు క్రవారం రాత్రి అనంతపురం నుంచి బస్సులో వచ్చి స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో దిగి నడుచుకుంటూ బయటకు వస్తుండగా ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు లోపలికి వస్తూ ఢీకొనడంతో ఫణీంద్ర తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని సానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతపురంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు.

కర్నాటక మద్యం స్వాధీనం

హిందూపురం : పట్టణంలోని వన్‌టౌన్ స్టేషన్ పరిధిలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ హరూన్ బాషాలు శనివారం పట్టణంలో పలు ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో కర్నాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేశారు. పరిగి రోడ్డు కట్ట కాలువ సమీపంలో కర్నాటక మద్యం తరలిస్తున్న హిందూపురం రూరల్ మండలం పూలకుంట గ్రామానికి చెందిన మారుతీ అదపులోకి తీసుకుని 288 హైవాడ్స్ కర్నాటక టెట్రా పాకెట్స్ స్వాదీనం చేసుకున్నారు.

మొదటి పేజి తరువాయి

భలే మంచి గిరాకీ..!

చేస్తున్నారు. ఈ సమయంలో పూలు, టపాసులు, సంగీతంతో ర్యాలీలు చేస్తున్నారు. ఇలా సందర్భం ఎదైనా ఎన్నికల తంతును ధూంధాంగ నిర్వహిస్తున్నారు.

పూలు, టపాసుల వ్యాపారులకు ఆదాయం

ఎన్నికల ప్రచారం, నామినేషన్ల తంతు కొనసాగుతున్న తరుణంలో ఓటర్లను అకట్టుకునేందుకు పోటీలో ఉండే ప్రధాన పార్టీల అభ్యర్థులు గ్రామాల్లో విస్తృత పర్యటనలు చేస్తున్నారు. అభ్యర్థి వస్తున్నారంటే దిగువశ్రేణి నాయకులు హంగామా చేస్తున్నారు. నాయకులు పూలదండలతో ముంచెత్తుతున్నారు. దీంతో పూలకు మంచి డిమాండ్ వస్తోంది. ఇక అభ్యర్థుల ప్రచారాల సందర్భంగా బాణాసంచాతో హోరెత్తిస్తున్నారు. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు చెప్పే మాటలు అందరికీ వినిపించాలంటే సౌండ్ సిస్టమ్ ప్రధానం. దీంతో రాజకీయ పార్టీల అభ్యర్థులు సభ పెట్టినా, ర్యాలీ నిర్వహించిన, ప్రచారాలు చేసినప్పుడల్లా సౌండ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు. నేతలు ఎక్కువగా వీటిని ఉపయోగిస్తుండడంతో వాటికీ గిరాకీ పెరిగింది.

వాహనాలకు డిమాండ్

సాధారణ రోజుల్లో వాహనాలకు పెద్దగా డిమాండ్ ఉండదు. ఎన్నికల సీజన్ కావడంతో అభ్యర్థులు, దిగువ శ్రేణి నాయకులు ఈ నెల రోజులుగా వారి వద్ద ఓ మోస్తారు కారును ఉంచుకుంటున్నారు. సొంత వాహనాలను కొనుగోలు చేసే స్తోమత లేని ద్వితీయశ్రేణి నాయకులు అద్దెకు వాహనాలను తీసుకుని వారి వద్ద ఉంచుకుంటున్నారు. ఆటోలతో ప్రచారాలు నిర్వహిస్తుండడం కూడా కొందరు ఆటోడ్రైవర్లకు ఉపాధిని ఇస్తోంది. పార్టీల తరపున ఆటోలను పెట్టి ఫ్లెక్సీలు, మైకులు పెట్టుకుని ప్రచారానికి నడిపితే రోజుకు రూ.500 నుంచి రూ.వెయ్యి ఇస్తున్నారు. స్కార్పియో, ఇన్నోవా లాంటి వాహనాలు అయితే నెలకు రూ.50 నుంచి రూ.60వేల వరకు అద్దెకు తీసుకుంటున్నారు.

వాయిద్య కళాకారులకు ఉపాధి

అభ్యర్థులు నిర్వహించే నామినేషన్లు, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల్లో ముందు భాగాన వాయిద్యాలను వినియోగిస్తున్నారు. కొత్తకొత్త డ్రమ్స్‌తో సంగీతాన్ని వాయిస్తున్నారు. ఒక్కొక్క వాయిద్య బృందానికి రూ.20 నుంచి 30 వేలు ఇచ్చి అభ్యర్థులు ప్రచారాలకు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇలా ఎన్నికల కోలాహలంతో పలువురు దానిని నుంచి ఉపాధి పొందుతున్నారు. ఉన్న వారం రోజుల్లో ఎన్నికల వేడిని ఉపయోగించుకునేందుకు వ్యాపారులు ప్రయత్నిస్తున్నారు.

ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

పార్టీలు, వారి అభ్యర్థుల ప్రచార ఖర్చుల బుకింగ్‌పై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకుల నుంచి జరిగే అనుమానాస్పద నగదు లావాదేవీలు, ఐదు లక్షలకు మించిన నగదు డిపాజిట్లపై, మద్యం షాపులకు వెళ్లే సరకు రవాణాపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.అరుణ్‌బాబు మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల వ్యవయ పరిశీలనపై నిరంతరం నిఘా ఉంచామన్నారు. ఇందుకు కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోసం చేసిన భద్రత ఏర్పాట్లను వివరించారు. కర్నాటక సరిహద్దుగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను గురించి, వాటి పనితీరు, సిబ్బంది గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీఫామ్ గుబులు

దాఖలకు సెలవు కావడంతో నేతలందరినీ అక్కడికి పలిపించారు. అక్కడ అందరికీ బిఫామ్‌లు అందజేస్తారని ప్రచారం నడుస్తోంది. ప్రింటెడ్ ఫార్మెట్‌లో బిఫామ్‌లను అందజేయనున్నట్టు తెలుస్తోంది. ఈ సమయంలో నేతలతో గెలుపు తరువాత ఇతర పార్టీల్లోకి చేరబోమన్న హామీని అభ్యర్థుల నుంచి తీసుకుంటున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఎందుకంటే ఇది వరకే గెలుపొందిన వారు కొందరు పార్టీ అధికారంలో లేకపోతే మారిపోతున్న విషయం తెలిసిందే. ఇందుకోసమని ఈ రకమైన హామీని అభ్యర్థుల నుంచి తీసుకుంటున్నారని సమాచారం. ఇకపోతే జిల్లాలోని టిడిపికి సంబంధించి కొన్ని మార్పులుండే అవకాశమున్నట్టు ప్రచారం నడుస్తోంది. ఇది వరకే కదిరిలో ఈ రకమైన మార్పు జరిగిన విషయం తెలిసిందే. మొదట కందకుంట యశోదమ్మకు ప్రకటించారు. తరువాత కందికుంట వెంకటప్రసాద్‌యే మార్చారు. తాజాగా మడకశిర మారుతుందని పెద్దఎత్తున ప్రచారం నడుస్తోంది. అభ్యర్థులు కొత్తవారు ఎవరన్నది కూడా ప్రచారం జోరుగా ఉంది. అయితే అభ్యర్థి సునీల్ కుమార్ మాత్రం ఎటువంటి మార్పు లేదని, తానే అభ్యర్థినని ప్రకటించారు. ఇక రాప్తాడు విషయంలో పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ ఇద్దరూ నామినేషన్ దాఖలు చేశారు. ఇంకా కొన్ని చోట్ల కూడా కుటుంబ సభ్యులు ఒకరిద్దరు వేశారు. ఇందులో ఎవరు అభ్యర్థి అన్నది పార్టీ బిఫామ్‌ను బట్టి తేలనుంది. వైసిపి కూడా ఇంకా బిఫామ్‌లను ఇవ్వలేదు. నామినేషన్ల దాఖలుకు ఆఖరు గడువు ఈనెల 25వ తేది. అంతలోపు ఇవి అందజేయాల్సి ఉంటుంది. ఇక నాలుగు రోజులు మాత్రమే సమయం ఉండటంతో అభ్యర్థులకు గబులు నెలకొంది. మెజార్టీ స్థానాల్లో పెద్దగా మార్పులుండే అవకాశాలు లేవనే తెలుస్తోంది. అయితే ఒకటి,రెండు చోట్ల మాత్రం మార్పులుండనున్నట్టు తెలుస్తోంది. అది ఎక్కడన్నది త్వరలోనే తేలనుంది.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, HINDUPURAM
O.P. 109/2022

D. Nagaraju ...Petitioner

And

Smt. K.Sukanya ...Respondent

Notice to the Respondent

Smt. K.Sukanya, W/o.D.Nagraju D/o. K.Beerappa, aged about 22 years, House wife, R/o. Thimmagani Palli Village , H/o. Lepakshi, Lepakshi Mandal, Sri Sathya Sai Dist.

The petitioner filed the above petition for decree of divorce by dissolving the marriage of the petitioner and the respondent on the file of the Senior Civil Judge, Hindupuram and the same is posted to 09-5-2024 for your appearance in person or through an Advocate. If you failed to appear on that day you will be set ex-parte and the matter will be decided in your absence.

(By the order of court)

V.T.VENKATA REDDY
B.RATHNAMMA
Advocates for petitioner Hindupuram.
Cell: 9948019170, 9490801428

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, HINDUPURAM
O.S. 8/2021

Between:

Mahaboob ...Plaintiffs

And

Ahamad Hussain and others ...Defendants

SUMMON / NOTICE TO THE DEFENDANS 12 and 15

To

12) Zabiulla s/o Late Shafiulla, Near Bereka Church, Hasanabad, Hindupur

15)Kurshid Begum d/o Sufiabi and Ameerjan, Gandhi Chowk, Shivaji Nagar, Bangalore, now at Hasanabad, Hindupur.

Take notice that the above matter stands posted to 21.06.2024 for your appearance and hence you are required to attend either in person or through your advocate on the above said date at 10.30 A.M. before the above said court, failing which the matter will be decided exparte.

(By the order of court)

K.Satyanarayana.
Advocate, Hindupur.
9440259524.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, PUTTAPARTHI
O.S. 80/2020

Between:

J.Pothi Reddy ...Plaintiff

And

A.Sivaiah ...Defendant

పై నెంబరు దావాలోని ప్రతివాదికి దావా సమన్లు

To

A.Sivaiah S/o A.Venkata Swamy, Working as Technical Assistent in Central Silk Board, Hindupur, at Present Residing in D.No:8/226, Guljarpet, Ananthapur.

ఇందుమూలముగా నీకు తెలియజేయడమేమనగా పై దావాలోని వాది నీ నుండి దావా మొత్తము రూ.5,16,000/-రాబట్టుకొనుటకు గాను నీ మీదా పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. సదరి విషయములై నీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల నీవు పై కోర్టులో 30/04/2024 వ తేదిన ఉదయం 10:30 గం॥లకు ఖుద్దున గాని లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీ వాదనను కోర్టు వారికి తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు పై దావాను తీర్మానము చేయుదురని ఇందు మూలకముగా నీకు తెల్పడమైనది.

(By order of The Court)

ఆర్.శ్రీకాంత్ రెడ్డి
అడ్వకేట్, పెనుకొండ

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, GOOTY
H.M.O.P. No. 193/2023

BETWEEN:

S. REVATHI ...PETITIONER

AND

M.S. JAYARAJ ...RESPONDENT

Notice to the Respondent -J.Dr.

To

M.S. Jayaraj, Son of Late S. Sunder Raju,Khalasi SMM Stores,Diesel Loco Shed, Gooty Mandal,Ananthapuramu Dist.

NOTICE TO THE RESPONDENT

పై అర్జీదారురాలు నీతో జరిగిన వివాహము 17-01-2008వ తేదీలు జరిగినవివాహామును రద్దు పరచుటకు పై కోర్టులో విడాకుల కొరకు అర్జీని పై కోర్టులో దాఖలుచేసుకొనినది. పై కోర్టు వారు సదరు అర్జీని నీ హాజరు నిమిత్తము 02-05-2024వ తేదికివాయిదా వేసినారు. కావున నీవు 02-05-2024వ తేదిన పగ లు 10-00 గంటలకు పై కోర్టునందు హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలయును, లేనంతట నీ పరోక్షము నందుతీర్మానించబడునని ఇందు మూలంగా తెలుపడమైనది.

R.V. CHALAPATHI
ADVOCATE FOR PETITIONER

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, PUTTAPARTHY
I.A.No.19/2020 in O.S No.6/2020

BETWEEN:

B. Bhagyamma ...వాది

V/s

Surapaneni Narayanappa ...ప్రతివాది

Summons to the Defendant No.1

To

Surapaneni Narayanappa, S/o Narappa, Age : 64 Years, R/of D.No : 3/844, C.K.N palli Road, Puttaparthy mandal, Sri Sathya Sai District

NOTICE TO THE RESPONDENT

పై కేసు లోని వాది మీపై భూమి: సంభంద విషయమై పై కోర్టు లో మీ మీద దావా వేసియున్నారు. కోర్టు వారు పలుమార్లు సమన్లు పంపించినను తీసుకొకుండ కాలహారణ చేయుచున్నారు. సదరు దావా మీ హాజరు నిమిత్తమై 25-4-2024న వాయిదా వేసినారు. కావున మీరు 25-4-2024 ఉదయం10:30లకు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హజరై మీ వాదనము కోర్టువారికి తెలుపు కొనవలెయునని. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించెదరు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

చల్లా రాజగోపాలు(B.A.,L.L.B)
న్యాయవాది, పుటపర్తి, సత్యసాయి జిల్లా
సెల్ : 6302132199, 9440964058

మహారాజశ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S No.504/2022

BETWEEN:

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, సంజీవ నగర్ బ్రాంచ్, తాడిపత్రి Rep by it's Branch Manager ...Plaintiff

మరియు

1. సిరసాల కిశోర్ కుమార్
2. వద్ది సరశింహులు ...Defendant

1వ ప్రతివాదికి దావా సమన్లు

D1: సిరసాల కిశోర్ కుమార్, S/o S.రాజుగోపాల్, D.No: 1/639-1-7-12, C.P.I కాలనీ తాడిపత్రి టౌను.

పై దావాలో వాది మీ పైన పై కోర్టునందు తమ బాకీ రాబట్టుకొనుటకు సివిల్ దావా దాఖలు చేసి ఉన్నాడు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము కోర్టు వారు 23-04-2024వ తేదిన వాయిదా వేసి ఉన్నాడు. కావున మీరు పై తేదిన పై కోర్టు ఎదుట మీరు స్వయంగా కాని లేక వకీలు ద్వారా కాని ఉదయం 10:30ని॥లకు హాజరై మీ అభ్యంతరములను తెలుపుకోవచ్చును లేని యెడల దావాను మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా: 23-04-2024

N. విజయభాస్కర్ రెడ్డి
వాదితరపు వకీలు, తాడిపత్రి

వాలంటీర్లు రాజీనామా

చిలమత్తూరు : చిలమత్తూరు పంచాయతీలో 10 మంది, వీరాపురం పంచాయతీలో 14 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఎంపిడిఒ రామ్ కుమార్‌కి రాజీనామా లేఖలను అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతిపక్షాలు వాలంటీర్లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డాయని, అందుకు నిరసనగా రాజీనామా చేశామన్నారు.

చౌడేశ్వరిదేవి ఆలయానికి 'బత్తల' విరాళం

కదిరి టౌన్ : తలుపుల మండలంలోని బట్రేపల్లిలో వెలసిన చౌడేశ్వరిదేవి ఆలయ పునః నిర్మాణం కోసం వైసిపి రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్. బత్తల హరిప్రసాద్ రూ. 2 లక్షల విరాళం ప్రకటించారు. అందులో రూ. 1 లక్ష నగదును శనివారం బత్తల ఆదినారాయణ ద్వారా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు కృష్ణ, రత్నమయ్య, చిన్న చౌడప్ప, సురేష్, నరేష్, కర్ణ, తదితరులు పాల్గొన్నారు.

23న వైసిపి అభ్యర్థి నామినేషన్ దాఖలు

మడకశిర : ఈ నెల 23వ తేదీ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే వైటి.ప్రభాకర్‌రెడ్డి కోరారు. ఆయన శనివారం ఆర్.అనంతపురం, ఆమిదాలగొంది, సి.కొడిగేపల్లి, బుళ్ళసముద్రం పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు వైసి.గోవర్ధన్‌రెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, కన్వీనర్లు పుట్ట కామప్ప, రామిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలి

పుట్టపర్తి రూరల్ : విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని శ్రీసత్యసాయి భక్తురాలు సుందరవల్లి సూచించారు. పుట్టపర్తి ప్రశాంతి గ్రామం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం దేవాంగం జగదీశ్వర్ తన తండ్రి చిదంబరప్ప జ్ఞాపకార్థం శనివారం ముఖ్యఅతిథి సుందరవల్లి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. చిన్ననాటి నుండే సేవాతత్పరత, సేవాభావం అలవర్చుకోవాలన్నారు. శ్రీసత్య సాయి బాబా ఆశయ సాధనలో ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ఫరీద, నరేష్ పాల్గొన్నారు.

నేడు ఆదర్శపాఠశాలలో ప్రవేశానికి పరీక్ష

పుట్టపర్తి రూరల్ : మండలంలోని జగరాజుపల్లి ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ రమేష్‌బాబు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్ తీసుకుని పరీక్ష కేంద్రానికి అర గంట ముందుగానే చేరుకోవాలన్నారు. ఉదయం 10 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుందని, అట్ట, పెన్నులు తప్ప ఇతర పరికరాలను అనుమతించబోమని తెలిపారు.

పిడుగుపాటుకు వృద్ధుడి మృతి

పుట్టపర్తి రూరల్ : మండలంలోని దిగవచెరువుపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం పిడుగుపాటుకు గురై ఆకుల వీరప్ప(65) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు.. మేకలు మేపుతూ జీవనం సాగించే వీరప్ప శనివారం మేకలు మేపడానికి తీసుకెళ్లాడు. మేకలను ఇంటి వద్ద తోలి బస్టాండ్ సమీపంలోని మర్రిచెట్టు వద్ద ఉండగా గాలివాన మొదలై చెట్టుపై పిడుగు పడడంతో వీరప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామస్తులు పుట్టపర్తి తహశీల్దార్, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెద్దదిక్కు మరణించడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

బావిలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

పుట్టపర్తి క్రైమ్ : మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి చెరువు దిగువన ఉన్న ఓ బావిలో పడి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. శనివారం అటుగా వెళ్లిన స్థానికులు గమనించి సమాచారం ఇవ్వడంతో అర్బన్ సిఐ కొండారెడ్డి, ఎస్ఐ మధు రామచంద్రుడు, ఎఎస్ఐ గంగన్న, ఎనుములపల్లి విఆర్ఒ సందీప్‌నాయుడు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మున్సిపాలిటీ సిబ్బంది బావిలో నుంచి మృతదేహాన్ని బయటికి తీయగా పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. అతడు మూడు రోజుల క్రితమే బావిలో పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. సిఐ మాట్లాడుతూ ఎవరికైనా మృతుడి సమాచారం తెలిస్తే పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో తెలపాలని సూచించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేదల ప్రభుత్వం కావాలంటే మళ్లీ జగనే రావాలి

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పేదలకు న్యాయం జరగాలంటే మళ్లీ జగనే సిఎం కావాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం మండలంలోని కోట్లపల్లి, బుగ్గపల్లి, కొత్త నిడిమామిడి, నిడిమామిడి, గాజులపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పదేళ్ల ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన ఓ వ్యక్తి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించడంతో కరువు కాటకాలతో అల్లాడుతున్న పుట్టపర్తిని జగన్ నాయకత్వంలో గొప్పగా అభివృద్ధి చేశామన్నారు. సత్యసాయి జిల్లా, 3 జాతీయ రహదారులు సాధించుకున్నామన్నారు. హంద్రీనీవా ద్వారా నియోజకవర్గంలోని 193 చెరువులను నింపడమే లక్ష్యంగా పనులు, గాజులపల్లి గ్రామంలో 0.5 టిఎంసిల సామర్థ్యం గల ప్రాజెక్టుకు పనులు ప్రారంభించామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, బోయ శాంతమ్మను ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నిడిమామిడి గ్రామంలో ప్రచారం చేస్తున్న శ్రీధర్ రెడ్డి

రఘువీరా సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని ఛత్రం పంచాయతీలో శనివారం టిడిపి, వైసిపి నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు మండల అధ్యక్షులు మంజునాథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్ పార్టీ కండువా వేసి స్వాగతించారు. చేరిన వారు మాట్లాడుతూ గతంలో రఘువీరారెడ్డితోనే నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయడంతో పాటు దేశం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని నమ్మి కాంగ్రెస్‌లో చేరామన్నారు. చేరిన వారిలో దయానందప్ప, రంగధామప్ప, కెంపన్న, గంగాధర్, రామకృష్ణ, సురేష్, రవి, శంకర్, కరియన్న, కె.హనుమంతు, తిప్పేస్వామి, చాకలి కరియన్న, హనుమంతరాయప్ప, లక్ష్మినరసప్ప, శ్రీధర్ ఉన్నారు.

రఘువీరా సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

యువత భవిష్యత్తు కూటమితోనే సాధ్యం : పల్లె

ప్రజాశక్తి-పుట్టపర్తి

రాష్ట్రంతో పాటు యువత భవిష్యత్తు, అభివృద్ధి కూటమితోనే సాధ్యమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పల్లె శనివారం బుక్కపట్నం మండలంలోని గూనిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా టిడిపి అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో రాష్ట్రంలో మాఫియా ముఠా పెరిగిపోయిందని విమర్శించారు. నియోజకవర్గంలో భూ మాఫియాకు ఫుల్ స్టాప్ పెట్టాలంటే పల్లె సింధూర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, నాయకులు సామకోటి ఆదినారాయణ, సుబ్బారెడ్డి, గంగాధర్, రవీంద్రారెడ్డి, వెంకటరాముడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూనిపల్లిలో పల్లెకు హారతి ఇస్తున్న మహిళలు

ఘనంగా 'బ్లూమూన్' వార్షికోత్సవం

ప్రజాశక్తి-కదిరి టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని కుటాగుళ్ల వద్ద ఉన్న బ్లూ మూన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యాసంస్థల ఛైర్మన్ శివశంకర్, సెక్రటరీ శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. శివశంకర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకొని పాఠశాల, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. విద్య ప్రాముఖ్యతను పూర్తిస్థాయిలో వివరించారు. తమ విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారన్నారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్ఎం సురేందర్‌రెడ్డి, ఇన్‌ఛార్జ్ మాధవరెడ్డి, జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మనోహర్‌రెడ్డి, వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



బ్లూమూన్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న చైర్మన్

'టిడిపికి ఓటేస్తే కరువును ఆహ్వానించినట్లే'

మక్బూల్ అహ్మద్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

మాయ మాటలు, బూటకపు హామీలు ఇచ్చే చంద్రబాబుకు ఓటేస్తే కరువును ఆహ్వానించినట్లే అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్‌అహ్మద్ పేర్కొన్నారు. ఆయన శనివారం పట్టణంలోని 15వ వార్డు, నిజాంవలి కాలనీలో కౌన్సిలర్ ఇలాహి ఆధ్వర్యంలో గడప గడపకూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మక్బూల్ మాట్లాడుతూ చంద్రబాబు అధికారం చేపట్టిన ప్రతిసారీ కరువు కాటకాలతో ప్రజలు విలవిల్లాడిన సంఘటనలెన్నో చూశామన్నారు. ప్రతిపక్షాల తప్పుడు హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మొదటి ఓటు వేయబోతున్న యువకులు 'నా మొదటి ఓటు జగనన్నకే' అంటూ ప్రదర్శించిన ప్లకార్డులు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, మున్సిపల్ వైస్ ఛైర్మన్ అజ్జుకుంట రాజశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జిలాన్‌బాషా, సాదిక్‌బాషా, శంకర్ పాల్గొన్నారు.

ఓటర్లను పలకరిస్తున్న వైసిపి అభ్యర్థి మక్బూల్

ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి : జడ్జి

ప్రజాశక్తి-హిందూపురం

జైలులో ఉన్న ఖైదీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ జైలు అధికారులకు సూచించారు. శనివారం స్థానిక సబ్ జైలును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులో ఖైదీలు ఉండే గదులు, అక్కడ అందుతున్న సౌకర్యాలు, భోజనం, తాగునీరు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సబ్ జైలులో ఉన్న ఖైదీలు, ఏ ఏ నేరాల్లో నిందితులుగా ఉన్నారు అన్న విషయాలను జైలు అధికారి అంజి నాయక్ తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి శ్రీధర్ మాట్లాడుతు క్షణికావేశంలో నేరాలు చేయడం వల్ల ఇలా జైలుకు రావాల్సి ఉంటుందన్నారు. జైలు నుంచి బయటకు వెళ్లాక మంచి ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి పాల్గొన్నారు.

'సూపర్‌సిక్స్'తో ప్రజలకు ఎంతో ఉపయోగం

పుట్టపర్తి అర్బన్ : టిడిపి ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డికి మద్దతుగా తెలుగుతమ్ముళ్లు శనివారం పట్టణంలోని 13వ వార్డు గోకులంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి వాటి ఉపయోగాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూరరెడ్డిని ఎమ్మెల్యేగా, బికె.పార్థసారథిని ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటరమణమ్మ, మహమ్మద్ రఫీ, అంగడి రామప్ప, రాజశేఖర్, దివాకర్, గంగాధర్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుల విస్తృత ప్రచారం

రొద్దం : టిడిపి మండల నాయకులు శనివారం మండలంలోని సానిపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్‌సిక్స్, బాబుష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ, మినీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మను, ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నరహరి, నరసింహులు, చిన్నప్పయ్య, చంద్రమౌళి, రుద్ర, వెంకట్రామిరెడ్డి, ఆంజనేయులు, మాధవనాయుడు, నాగభూషణ, హరీష్ పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు

ధర్మవరం టౌన్ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం రాత్రి టూటౌన్ సిఐ అశోక్ కుమార్ ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం, ఇతర వస్తువులు తరలించకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎవరైనా డబ్బు, మద్యం, ఇతరత్రా ఓటర్లను ప్రభావితం చేసేలా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

పుట్టపర్తి క్రైమ్ : అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వారోత్సవాలు శనివారం నాటితో ముగిశాయి. పుట్టపర్తి అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన వారోత్సవాలకు జిల్లా అగ్నిమాపక అధికారి హేమంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి నాగరాజు నాయక్ మాట్లాడుతూ వారం రోజులుగా జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించి ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించామన్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్లు, చిన్న పరిశ్రమల్లో పనిచేసే సిబ్బందికి అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన ద్వారా వర్క్ షాప్ నిర్వహించి అవగాహన కల్పించారన్నారు.

హిందూపురం : ఆర్‌టిసి గ్యారేజీలో అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక శాఖాధికారి అశ్వర్థ ఆధ్వర్యంలో శనివారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఆర్ టి సి గ్యారేజ్ లో అగ్నిమాపక అధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై కార్మికులకు, సెక్యూరిటీ సిబ్బందికి అవగాహన కల్పించారు. వేసవి కాలంలో ఏసీ బస్సు, గ్యారేజీల్లో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీకాంత్, ఎంఎఫ్ రామ్ నిశంత్, గ్యారేజ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు రాఘవరెడ్డి, తదితరులు

సంక్షేమ పథకాలే వైసిపిని గెలిపిస్తాయి

ప్రజాశక్తి-పుట్టపర్తి

వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను గెలిపిస్తాయని వైసిపి నాయకులు రాఘవరెడ్డి తెలిపారు. ఆయన శనివారం పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా కొత్తచెరువు మండలంలోని తిరుమల దేవరపల్లి, కనిశెట్టిపల్లి, మైలేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేకూర్చిన లబ్ధిని వివరించే కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని, ఎంపిగా బోయ శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు రఘునాథ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సర్పంచి కేశవరెడ్డి, రామచంద్ర, వాల్మీకి శంకర్, అంగడి సత్తి, పూజారి పెద్దన్న, పెయింటర్ కేశవ పాల్గొన్నారు.

ఎంఐఎం నాయకులతో వైసిపి నాయకులు వేణురెడ్డి

వైసిపికి ఎంఐఎం మద్దతు

స్వాగతించిన వైసిపి నేత వేణురెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైసిపికి ఎంఐఎం పార్టీ పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ఎంఐఎం నాయకులు మున్నా తెలిపారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఎంఐఎం నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎంఐఎం పార్టీ అధిష్టానం సూచనల మేరకు హిందూపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను గెలిపించడానికి పనిచేస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి పార్టీతో కుమ్మక్కై ముస్లింలను ఇబ్బందులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని మండి పడ్డారు. ఎప్పటికీ వారి ప్రయత్నాలను సాగనివ్వమన్నారు. ఈ సందర్భంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక భర్త వైసిపి సీనియర్ నాయకులు వేణు రెడ్డి ఎంఐఎం పార్టీ నాయకులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు మన్సూర్, ఇమ్రాన్, ఆజాద్, మన్సూర్, రహమత్, జిలాన్, తౌసిఫ్, బళ్ళ, వసీం, జాకీర్, నూర్ అహ్మద్, అబ్దుల్ బారి, ఇదయతుల్లా, జావిద్‌తో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి గుండెపోటుతో మృతి

పుట్టపర్తి రూరల్ : వ్యాధి నిరోధక టీకాల జిల్లా అధికారిగా పని చేస్తున్న కృష్ణయ్య(57) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయన సూళ్లూరుపేట నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఆయనకు భార్య, ఎంబిబిఎస్ చదివే కుమార్తె, ఇంటర్ చదివే కుమారుడు ఉన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో అద్దె భవనంలో నివాసం ఉండగా తెల్లవారుజామున ఉన్నఫళంగా ఛాతీలో నొప్పి రావడంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స చేస్తుండగా తెల్లవారుజామున 5 గంటలకు మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారులు, ఇతర ఉన్నతాధికారులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పలువురు ఆయన నివాసం వద్దకు వెళ్లి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కృష్ణయ్య(ఫైల్‌ఫొటో)

కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి

సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి

ప్రజాశక్తి-మడకశిర

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలని సిడబ్ల్యుసి మెంబర్ ఎన్.రఘువీరారెడ్డి కోరారు. రఘువీరా శనివారం రొళ్ల మండలంలోని కె.గొల్లహట్టి, జిబి.హళ్లి నసేపల్లి, గుడ్డుగురికి గొట్టుగురికి, జిఎన్.పాళ్యం అలుపనపల్లి, రంగనపల్లి, పిల్లిగుండ్లు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రఘువీరారెడ్డి మాట్లాడుతూ కె.గొల్లహట్టి, జిబి.హళ్లి, నసేపల్లి, గొల్లహట్టి గ్రామాల ప్రజలు పంచాయతీ కేంద్రమైన హులికుంటకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని, ఎన్నికల్లో కె.సుధాకర్‌ను గెలిపిస్తే అందరికీ ఆమోదకరమైన పంచాయతీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి గతంలో కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసిందన్నారు. గత పదేళ్లలో చంద్రబాబు, జగన్ ప్రభుత్వాలు అభివృద్ధిని విస్మరించాయన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వచ్చే 50 ఏళ్లకు మడకశిర నియోజకవర్గానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా 320 చెరువులకు నీరందిస్తామని, రైల్వే లైన్ పనులు పూర్తి చేస్తామని, శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం ద్వారా ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ కొళాయి ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రచార రథంపై నుంచి మాట్లాడుతున్న రఘువీరారెడ్డి

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎపికి ప్రత్యేక హోదా, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, పేద మహిళలకు నెలకు రూ. 8,333 ఇస్తామన్నారు. కావున ఎమ్మెల్యేగా సుధాకర్‌ను, హిందూపురం ఎంపిగా షాహినిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

వైసిపి, టిడిపి నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరిక

నసేపల్లి, గొల్లహట్టి, అలుపనపల్లి, రంగనపల్లి గ్రామాల్లో రఘువీరా సమక్షంలో సిద్ధప్ప, నరసింహప్ప, పుట్టరామప్ప, హనుమంతరాయప్ప, పవన్, రాజేష్, శ్రీధర్, బసవరాజు, దాసప్ప, చిత్తయ్య, చిక్కప్ప, రమేష్, రామచంద్రప్ప, హులియప్ప, రామకృష్ణప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రఘువీరా కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

రాష్ట్రాభివృద్ధి కోసం టిడిపి గెలవాలి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

గతంలో టిడిపి హయాంలోనే పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, మళ్లీ అభివృద్ధి బాట పట్టాలంటే పుట్టపర్తి ఎమ్మెల్యేగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులు కోరారు. తెలుగుతమ్ముళ్లు శనివారం స్థానిక మసీదు వీధితో పాటు పలు వీధుల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరరెడ్డిని, ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్‌రెడ్డి, మండోజి ఆరిఫ్‌ఖాన్, అంజనప్ప, పీట్ల సుధాకర్, నాగరాజు, అఖిల, మస్తానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

మండలంలోని ఒడిసి, కొండకమర్ల, డబురువారిపల్లి, తదితర గ్రామాల్లో టిడిపి శ్రేణులు అధినేత చంద్రబాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంచారు. వారు మాట్లాడుతూ చంద్రబాబు లాంటి విజన్ ఉన్న నాయకుడే రాష్ట్రానికి అవసరమన్నారు. కార్యక్రమంలో పీట్ల సుధాకర్, అంజనప్ప, మండోజి ఆరిఫ్‌ఖాన్, కిష్ట, నాగరాజు, ఎద్దుల నారాయణరెడ్డి, ఎద్దుల కరుణాకర్ రెడ్డి, ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎద్దుల శివారెడ్డి, డాక్టర్ జాకీర్ అహ్మద్, పొగాకు షఫీ, అహ్మద్, బాలకృష్ణారెడ్డి, డిఎస్ బషీర్, పొగాకు షానవాజ్, బడిశం రామాంజనేయులు, గండికోట ఇర్షాద్, షామన్, అఖిల, మస్తానమ్మ పాల్గొన్నారు

టిడిపి కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

38వ వార్డు ఇన్‌ఛార్జి చాంద్‌బాషా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన 265 కుటుంబాలు

గజమాలతో ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ షంషాద్ బేగం, 38వ వార్డు ఇన్‌ఛార్జి చాంద్‌బాషా

332 టిడిపి కుటుంబాలు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మంచి చేసేవాడిని గెలిపిస్తేనే జనమంతా బాగుపడతారని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి తెలిపారు. పట్టణంలోని వైసిపి కార్యాల యంలో శనివారం 38వ వార్డు ఇన్‌ఛార్జి చాంద్‌బాషా ఆధ్వర్యంలో 265 కుటుంబాలు, 40వ వార్డు ఇన్‌ఛార్జి కేశవరెడ్డి ఆధ్వర్యంలో 65 కుటుం బాలు టిడిపి నుంచి వైసిపిలో చేరగా వారికి కేతిరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కేతిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లలో వేలాది గుండెలు ఆగిపోకుండా కాపాడింది జగన్ మాత్రమే అన్నారు. చంద్రబాబు పెట్టిన ఒక్క పథకమైనా ప్రజలకు ఉపయోగపడిందా అని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి వస్తే నారాయణ లాంటి కార్పొరేట్ సంస్థలు, ఒక్కో వార్డులో ఐదారు మంది టిడిపి నాయకులే బాగుపడతారన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా, బోయ శాంతమ్మను ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కేతిరెడ్డిని గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్ షంషాద్‌బేగం, పట్టణ అధ్యక్షుడు బాలిరెడ్డి, రాము, పెద్దన్న, శ్రీనివాసులు, సాధిక్, వరలక్ష్మి, నాగేంద్రరెడ్డి, మూర్తి, పరంధామరెడ్డి పాల్గొన్నారు.

కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపిస్తున్న బాలకృష్ణ

బాలయ్య నివాసంలో చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులతో పాటు నాయకులకు బాలకృష్ణ కేక్ ను స్వయంగా తినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్ పాల్గొన్నారు.

పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న ఎక్సైజ్ సిబ్బంది

కర్నాటక మద్యం పట్టివేత

పుట్టపర్తి రూరల్ : మండలంలోని పెడపల్లి సమీపంలో ఉన్న వెల్‌కమ్ బోర్డు వద్ద శనివారం ఎక్సైజ్ సిఐ కన్నయ్య, ఎస్ఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో బెంగళూరు వైపు నుంచి వస్తున్న ఓ కారును తనిఖీ చేయగా అందులో 7 బాక్సుల కర్నాటక మద్యం (672 టెట్రా ప్యాకెట్లు) స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ రూ. 26,860 ఉంటుందని, వీటిని తరలిస్తున్న జుట్టప్పగారి నరసింహమూర్తిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. మద్యం తరలిస్తున్న కారును సీజ్ చేసినట్లు తెలిపారు.

మద్యం స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్

పుట్టపర్తి : కొత్తచెరువు మండలంలోని కోడపగానిపల్లి వద్ద శనివారం మధ్యాహ్నం సిఐ రాజారమేష్ ఆధ్వ ర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా అక్రమంగా మద్యం తరలిస్తున్న ఇద్దరు నిందితుల ను అరెస్టు చేసి మద్యాం స్వాధీనం చేసుకున్నట్లు పుట్టపర్తి డీఎస్పీ వాసుదేవన్ తెలిపారు.. వివరాలు.. బుక్కపట్నం మండలంలోని లింగప్పగారిపల్లి గ్రామానికి వి.చంద్రశేఖర్, బళ్లారి శివయ్య కర్నాటక నుంచి ద్విచక్ర వాహనంలో 11 బాక్సుల 90 ఎం.ఎల్ టెట్రా ప్యాకెట్లను తరలిస్తుండగా స్వాధీనం చేసుకు న్నారు. వీరు విలాసాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపారు. అక్రమంగా మద్యాన్ని తరలిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. మద్యం బాక్సులను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్టు తెలిపారు. తనిఖీల్లో సిఐ రాజారమేష్‌తో పాటు పోలీసులు ఉదయ్, గురుమూర్తి, హర్ష పాల్గొన్నారు

రూ. 96,910 నగదు స్వాధీనం

ధర్మవరం టౌన్ : ఆధారాలు లేకుండా నగదు తీసుకెళ్తున్న ఓ వ్యక్తి నుండి రూ. 96,910 స్వాధీనం చేసుకున్నట్టు వన్‌టౌన్ సిఐ సుబ్రమణ్యం తెలిపారు. స్థానిక ఎర్రగుంట్ల సర్కిల్‌లో శనివారం సిఐ, ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేశారు. మండలంలోని ఓబుళనాయనపల్లికి చెందిన అమర ఆదిశేషయ్య ఆధారాలు లేకుండా వాహనంలో రూ. 5,96,910 నగదు తీసుకుకెళుండటంతో స్వాధీనం చేసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న నగదుతో వన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం

టిడిపితోనే మహిళలకు ఉపాధి, సామాజిక భద్రత

ప్రజాశక్తి-పరిగి

టిడిపి పాలనలోనే మహిళలకు ఉపాధి, సామాజిక భద్రత సాధ్యమని పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఆమె శనివారం మండలం లోని పాపిరెడ్డిపల్లి, శ్రీరంగరాజుపల్లి, ముళ్ళమోతుకపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే శాసనకోట పంచాయతీలో బాలిరెడ్డిపల్లి, ముళ్లమోతుకపల్లి లో జగన్నాథ్‌రెడ్డి టిడిపిలో చేరగా వారికి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం టిడిపి హయాంలో పరిగిలో నిర్మించిన ఇండియన్ డిజైన్స్ గార్మెంట్స్ మహిళల ను కలిసి ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా వలసలను ఆపేందుకు గార్మెంట్స్ సంస్థలను పరిగికి తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. మహిళల కోసం స్వయం ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా, వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందా లనే ఉద్దేశంతో డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారన్నారు. మహిళలే టిడిపికి మూలమన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మండలంలో మరికొన్ని స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వంలోనే మహిళలకు సముచిత స్థానం లభిస్తుందన్నా రు. సూపర్‌సిక్స్, మినీమేనిఫెస్టోలోని పథకాలను వివరించి ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బికె.పార్థసారధిని ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం గార్మెంట్స్ మహిళలకు తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యనారాయణ, సత్యనారాయణ, బాలాజీ, లక్ష్మీదేవి, జనసేన శివ, సురేష్, వడ్డెర శ్రీనివాసులు, చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, సోమన్న, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

సైకిల్ నమూనా చూపి ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థి సవితమ్మ

ఇఆర్ఒ అపూర్వభరత్‌కు నామపత్రాలు అందజేస్తున్న నరసింహప్ప

పెనుకొండ కాంగ్రెస్ అభ్యర్థిగా నరసింహప్ప నామినేషన్

సోమందేపల్లి : పెనుకొండ అసెంబ్లీ నియోజక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పి.నరసింహప్ప శనివారం నామినేషన్ వేశారు. ఈ మేరకు ఆయన పెనుకొండ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వభరత్‌కు ఒక సెట నామినేషన్ పత్రాలను అందజేశారు. అభ్యర్థి వెంట వెంకటరామిరెడ్డి, లాయర్ లక్ష్మీనా రాయణ, సోమందేపల్లి, పెనుకొండ మండలాల కన్వీనర్లు గంగాధర్, నరహరి, ఈశ్వరప్ప, రామాంజనేయులు ఉన్నారు.

మూడో రోజు ఇద్దరు నామినేషన్లు

హిందూపురం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 3వ రోజు శనివారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. ఎస్‌యుసిఐ (సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా) పార్టీకి చెందిన అసెంబ్లీ అభ్యర్థి రవీంద్ర, స్వతంత్ర అభ్యర్థిగా హిందూపురం పట్టణం మోడల్ కాలనీకి చెందిన మహమ్మద్ గౌస్‌లు నామినేషన్ వేశారు. ఇప్పటి వరకు నలుగురు అభ్యర్థులు 5 నామినేషన్లు వేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ సందర్భంగా రిటర్నిం గ్ కార్యాలయం వద్ద డిఎస్‌పి కంజాక్షన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ రెడ్డి శేఖర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌యుసిఐ తరపున నామినేషన్ వేస్తున్న రవీంద్ర

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-పుట్టపర్తి

టిడిపి అధినేత చంద్ర బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆమె కొత్త చెరువులోని పెనుగొండ రోడ్డులో ఉన్న కుమ్మరి కాలనీ, వేణుగోపాల్ కాలనీ, కొండ కింద కాలనీల్లో విస్తృ తంగా పర్యటించారు. అంతకుముందు టిడిపి అధినేత చంద్రబాబు జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మినీ మేని ఫెస్టో, సూపర్ సిక్స్, బాబుష్యూరిటీ-భవిష్యత్తు కు గ్యారెంటీ కరపత్రా లు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ టిడిపి పాలనలో పల్లె రఘునాథ రెడ్డి ఆయా కాలనీల్లో ఇల్లు లేని పేదలకు స్థలాలిచ్చి ఇళ్లు కట్టించగా వైసిపి ప్రభుత్వం కాలనీల్లో కనీస వసతులు కల్పించలేదన్నారు. ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతలుగా ఉన్నాయని టిడిపి అధికారంలోకి రాగానే కాలనీలను అభివృద్ధి చేస్తామన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె. పార్థసారధిని అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. బిసి కాలనీ, కొండ కింద కాలనీ, తదితర ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం లో మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, లక్ష్మీనారా యణ, ఎస్.శ్రీనివాసు లు, వాణి, మాణిక్యం బాబా, శివ పాల్గొన్నారు.

పుట్టపర్తి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర

ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డి

'కందికుంట' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-గాండ్లపెంట

కదిరి నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ శనివారం మండ లంలోని కురుమామిడి, చామల గొంది గ్రామ పంచాయతీల్లోని రెక్కమాను, పాయకట్టు పోతినే పల్లి, గాజులవారిపల్లి, తండా, కల్లుబాయి తండా, సింగానువారి పల్లి, రెడ్డివారిపల్లి, బైరెడ్డిపల్లి, బండమీద పల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆయన స్థానిక టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్‌సిక్స్, మినీమేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్, మండల కన్వీనర్ సి.కొండయ్య, ఎ.వెంకటరమణారెడ్డి, డి.గంగరాజు, సర్పంచులు సిఎన్.సుధాకర్, శివప్పనాయుడు, ప్రసాద్, డి.ఆనంద్, జనసేన అధ్యక్షురాలు సత్యవతి, వేమయ్య పాల్గొన్నారు

ప్రజలను ఓటు అభ్యర్థిస్తున్న 'కందికుంట'

రాజకీయ వేడి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఏప్రిల్ మాసం కావడంతో జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. ఈ వారంలో ఎండ తీవ్రత 43 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉండటమే కాకుండా వడగాల్పులు వీస్తూ వచ్చాయి. మధ్యాహ్న సమయాల్లో బయట ఎక్కువగా తిరగొద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ సైతం హెచ్చరించి యున్నా రు. ఎండ తీవ్రత ఇలాగుంటే ఎన్నికల సమ యం కూడా ఆసన్నమవడంతో రాజకీయ వేడి కూడా మరింత ఊపందుకుంది. ఈ వారంలోనే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. అదే రోజు నుంచి ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ మొదలవడంతో అనంతపురం కోలాహలం మొదలైంది. ఇప్పటికే ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థులను ఖరారు చేయడంతో ఎవరికి వారు వీలును బట్టి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. మూడు రోజుల వ్యవధిలో ముఖ్య నేతలు చాలా వరకూ ఒక సెట్టు నామినేషన్ పత్రాలైనా దాఖ లు చేసియున్నారు. రాజకీయ బలం, ముహూ ర్త బలాలు చూసుకుంటున్న నేతలు మాత్రం ఎక్కువ భాగం ఈ నెల 22వ తేదీ పెద్దఎత్తున నామినేషన్లు దాఖలు చేసే అవకాశాలున్నాయి. ఎన్నికల్లో తొలిఘట్టం ప్రారంభమవడంతో అన్ని రాజకీయపార్టీల్లో సందడి నెలకొంది. ముఖ్య నేతలు నామినేషన్ల సమయంలో బలప్రదర్శన చేపట్టేందుకు సిద్ధమై ఉన్నారు. ఈ వారంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు రాయ దుర్గం నియోజకవర్గంలోని కణేకల్లులో పర్యటించారు. అక్కడ జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఒకే రోజు మూడు నియోజక వర్గాల్లో ప్రచారం చేపట్టారు. మడకశిర అసెంబ్లీ నియోజకవర్గంలో ఉదయం ప్రచారం ముగిం చుకుని ఆ తర్వాత శింగనమలలోని నార్పల, ఉరవకొండలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియా వేదిక నాయకులైన సిపిఎం, సిపిఐ నాయకులు మద్దతుగా ప్రచారాల్లో పాల్గొన్నారు. టిడిపి తరపున ఉమ్మడి అనంతపురం జిల్లాలో సినీ నటుడు బాలకృష్ణ సైతం ప్రచారం నిర్వహించారు. వైసిపి తరపున మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రచారం చేపట్టారు. ఇవి ఒకవైపు కొనసాగుతున్న తరుణంలోనే మరో వైపు అలకలు, బుజ్జగింపులపైనా ఆయా పార్టీల నాయకులు దృష్టి పెట్టారు. అలకబూనిన వారితో చర్చించి డిమాండ్లను పరిష్కరిస్తామన్న హామీలిచ్చిన వారూ ఉన్నారు. ఇక డిమాండ్లు సాధ్యం కాదనుకున్న వారు ఇతర పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. ప్రధానంగా ఈ వారంలో ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీల మార్పులు ఊపందుకుంది. మాజీ జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఇతర ముఖ్య నేతలు పార్టీల కండువాలను మార్చేస్తున్నారు. నిత్యం ఏదో ఒక నియోజక వర్గంలో ఈ పార్టీల మార్పులు జరుగుతూనే ఉన్నాయి. ఈ మార్పులతో బలా బలాల్లో కొంత మార్పులు వచ్చే అవకాశాలున్నాయన్న అంచనాలు ఏర్పడుతున్నాయి. ఇక తొలిఘట్టం మొదలవడంతో అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తమైంది. నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయి. అభ్యర్థుల ఖర్చు, ఇతర అంశాలపై పరిశీలనకు పరిశీలకులు జిల్లాలకు వస్తున్నారు. పోలీసులు భద్రతా అంశాలపై దృష్టి పెట్టారు. నగదు తరలింపు, మద్యం అమ్మకాలు వంటి వాటిపై నిఘా పెట్టి చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ రోడ్‌షో

ప్రజాశక్తి-గోరంట్ల

పెనుకొండ నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ శనివారం మండలంలోని పూలేరు పంచాయతీ గ్రామాల్లో విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంపై నుంచి ఆమె మాట్లా డుతూ దేశంలోనే ఎన్నికల హామీలను తూచ తప్పకుండా నెర వేర్చిన ఒకే ఒక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మో హన్‌రెడ్డి అన్నారు. వైసిపి ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలకు పెద్దపీట వేసి నాడు-నేడు ద్వారా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. సచివాల య, వాలంటీర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి ఇంటి వద్దకే సంక్షేమ పాలన అందించారన్నారు. ఆయా సేవలు అలాగే అందాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, బోయ శాంతమ్మను ఎంపిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కొత్త బోయినపల్లి, పులేరు, మరెడ్డిపల్లి గ్రామాల్లో రోడ్ షో ద్వారా విస్తృతంగా ప్రచా రం నిర్వహించారు. ఆమె వెంట సర్పంచి ప్రభాకర్ రావు, ఉప సర్పంచి శ్రీనివాసులు, ఎంపిటిసి హైదర్ వలి, నాయకులు శివారెడ్డి, రాజారెడ్డి, సాయి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, అశ్వత్థరెడ్డి ఉన్నారు.

బాలయ్య వ్యాఖ్యలు హాస్యాస్పదం : దీపిక

ప్రజాశక్తి-హిందూపురం

నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిపై చేస్తున్న వ్యాఖ్యలు హాస్యాస్పదం అంటూ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక మండి పడ్డారు. శనివారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. నాయకుల దృష్టికి సమస్యలను ఎవరు తీసుకొచ్చిన వారికి ధైర్యం చెప్పి తాము ఉన్నామన్నా భరోసా కల్పించడం నాయకుల లక్షణం అన్నారు. అది బాలయ్యకు లేదన్నారు. అందుకే విమర్శిస్తున్నారు. టిడిపి అధికారంలో ఉన్నా సమయంలో ఆరోగ్య శ్రీ కింద తెలంగాణలో ఉన్నా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి బిల్లులు రూ. 4కోట్లు పెండింగ్‌లో ఉంటే బిల్లులు మంజూరు చేసిన వ్యక్తి జగనన్న అన్నారు. గత 10 సంవత్సరాలుగా హిందూపురంలో ఎమ్మెల్యేగా గెలిచి వెళ్లిపోవడం తప్ప హిందూపురానికి చేసిందేమీ లేదన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దీపిక

శ్రావణిశ్రీకి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

శింగనమల : చంద్రబాబు జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో మండలంలోని గుమ్మేపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, సర్పంచు డేగల లలితమ్మ ఆధ్వర్యంలో కేక్ కోసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈశ్వర్‌రెడ్డి, గుత్తా ఆదినారాయణ, మారుతీనాయుడు, శాలిని, విశాలాక్షి, జిలాని, లక్ష్మీదేవమ్మ, చితంబరిదొర రాఘవరెడ్డి, డేగల శ్రీనివాసులు, బ్యాళ్ల సుదర్శన్, తోట రమేష్, గొంగటి ఓబుళపతి, మాసూల చంద్రమోహన్, డేగల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

డి.హీరేహాళ్ : టిడిపి అధినేత చంద్రబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నాగలి పుష్పావతి, నాయకులు తిప్పేస్వామి, శ్రీరాములు, మకాశి వెంకటేశులు, గచ్చి మోహన్, గంట వెంకటేష్, సత్తార్ సాబ్, సెట్రూ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కోస్తున్న టిడిపి నాయకులు

పుట్లూరు : చంద్రబాబు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మండల పరిధిలోని తక్కలపల్లి కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోమటికుంట కులశేఖర్‌రెడ్డి, తక్కలపల్లి ఎర్రన్న, రంగయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రామచంద్రనాయుడు, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

గుత్తి : మండలంలోని బేతపల్లి గ్రామంలో ఉన్న పాఠశాలలో విద్యార్థులకు శనివారం యూనిఫాం పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ దివంగత అధ్యక్షులు ఎల్‌వి.కృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఆయన సతీమణి ఎల్.రాధ, కుమారుడు డాక్టర్ ఎల్.మధుసూదన్‌రెడ్డి సమకూర్చిన యూనిఫాం, మిఠాయిలను హెచ్‌ఎం మహాలక్ష్మి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఓబులపతి, శివ ప్రసాద్,సాధన, రవీంద్రనాథ్‌రెడ్డి, సుజాత, నరేంద్రనాథ్‌గౌడ్, చంద్రకళ, రామకృష్ణయ్య, రత్నకుమారి, మాదన్న తదితరులు పాల్గొన్నారు.

యాదవ ఆత్మీయ సమావేశం

రాయదుర్గం : రాయదుర్గంలోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి నివాసం వద్ద శనివారం నియోజకవర్గ స్థాయి యాదవ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ బిసిలకు పెద్దపీట వేశారన్నారు. ముఖ్యంగా యాదవులకు తగిన ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు హరీష్‌కుమార్‌యాదవ్, నాయకులు శిల్ప, శ్రీనివాస్‌యాదవ్, మేకల శ్రీనివాసులు, గౌని ఉపేంద్రరెడ్డి, యాదవులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

శింగనమల : మండలంలోని ఆకులేడు గ్రామానికి చెందిన కె.వెంకటరమణను అరెస్టు చేయడంతోపాటు మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. వెంకటరమణ మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి చేసి నిందితుడిని అరెస్టు చేయడంతోపాటు 12 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బిఎస్‌ఎఫ్ బలగాల కవాతు

పుట్లూరు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో బిఎస్‌ఎఫ్ బలగాలు కవాతు నిర్వహించాయి. సమస్యాత్మకమైన గ్రామాలు ఎల్లుట్ల, మడుగుపల్లి, గరుగుచింతలపల్లి, పుట్లూరు, ఎస్.గూడూరు గ్రామాల్లో కవాతు నిర్వహించినట్లు సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

నేడు వైసిపి అభ్యర్థి ప్రచారం

పుట్లూరు : 'మన ఊరికి మన వీరా' కార్యక్రమంలో భాగంగా వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.వీరాంజనేయులు ఆదివారం మండలంలో పర్యటించనున్నారు. మండలంలోని శనగలగూడూరు నుంచి ప్రచారం ప్రారంభమై తక్కళ్లపల్లి, పోతిరెడ్డిపల్లి, గాండ్లపాడు, ఎస్.తిమ్మాపురం, కొండేపల్లి గ్రామాల్లో కొనసాగనుంది. కావున ప్రచారంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొనాలని ఆ పార్టీ మండల నాయకులు కోరారు.

'విశ్వ' గెలవాలని ప్రత్యేక పూజలు

వజ్రకరూరు : వైసిపి ఎమ్మెల్యేగా వై.విశ్వేశ్వర్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలవాలని విడపనకల్ మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న విశ్వేశ్వర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్నట్లు తెలిఆపరు. కావున నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాలలోనే పార్టీ కుటుంబ సభ్యులందరూ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సుంకన్న, సచివాలయం కన్వీనర్ నాగరాజు, స్కూల్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, గృహసారథులు ఉలిగన్న, నాగరాజు, వీరేష్, నవీన్, వీరన్న, లక్ష్మీనారాయణ, రుద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలిసెట్ మోడల్ పరీక్ష

గుత్తి : స్థానిక గేట్స్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం పాలిసెట్ మోడల్ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ వీకె.పద్మావతమ్మ శనివారం ప్రకటనలో తెలిపారు. పాలిసెట్ ద్వారా ఇంజనీరింగ్ స్ట్రీమ్ డిప్లొమా కోర్సుల్లో చేరే విద్యార్థులకు పరీక్ష ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈనెల 20న జరిగే పాలిసెట్ పరీక్ష వల్ల ఈ మోడల్ పరీక్ష సులువుగా ఉంటుందన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

బెలుగుప్ప : విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పుడే మంచి భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాధికారి మల్లారెడ్డి సూచించారు. శనివారం మండల పరిధిలోని అనుమిరెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్షిప్ సాధించిన విద్యార్థి వై.గణేశుని అభినందించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ పీరా రూ.5వేల బహుమతిని అందజేశారు.

గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలి

అదనపు ఎస్పీ ఆర్.విజయభాస్కరరెడ్డి

అనంతపురం క్రైం : ఎన్నికల వేళ గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్‌రెడ్డి సూచించారు. ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో రాప్తాడు మండలంలోని ప్రసన్నాయపల్లి, రాప్తాడు, పుల్లలరేవు, మరూరు గ్రామాల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ఈసందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలే మా లక్ష్యమన్నారు. ప్రశాంత వాతావరణం కల్పిస్తాం స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు అనుసరించాలని కోరారు. ఏవైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గకుండా ఈ ఎన్నికలలో అందరూ పోలీసులతో సహకరించాలన్నారు. అదనపు ఎస్పీతో పాటు రాప్తాడు సి.ఐ మునిస్వామి మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా తయారీ స్థావరంపై దాడులు

అనంతపురం క్రైం : ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు కంబదూరు పోలీసులు ఆ పోలీసు స్టేషన్ పరిధిలోని రాళ్లపల్లి గ్రామ పొలాల్లో ఉన్న నాటు సారా తయారీ స్థావరంపై దాడులు నిర్వహించారు. 4000 లీటర్ల సారా ఊట ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

కలిసికట్టుగా పనిచేయాలి

జెసి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

కార్యకర్తలు, నాయకులు రాగద్వేశాలకు వెళ్లకుండా కలిసికట్టుగా పనిచేయాలని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకరరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో ప్రతి కార్యకర్త బాగా ప్రచారం కొనసాగిస్తున్నారన్నారు. అయితే సరే రాగద్వేశాలకు పోకుండా ఇంటింటికీ వెళ్లి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరించాలన్నారు. అనంతరం పెద్దవడుగూరు వేల్పుల రవి, పాఠశాల కమిటీ ఛైర్మన్ రంగస్వామి, నాగశేషానందరెడ్డి, కుప్పం మహేష్‌తో పాటు సుమారు పది కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండూరు కేశవరెడ్డి, కేశవరెడ్డి, బాలిరెడ్డి, నారాయణస్వామి, గంగరాజు, దివాకరరెడ్డి, ఎద్దుల సూర్యనారాయణరెడ్డి, రవి, చిరంజీవులు, నగేష్, నాగరాజు, లక్ష్మీనారాయణ, బాషా ప్రసాద్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలతో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

చట్టాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-పామిడి

చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో వాల్మీకి గోపాల్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా సమాచార హక్కు చట్టం, వినియోగదారుల రక్షణ చట్టం, భారతీయ శిక్షాస్మృతి, భారతి సంధానం, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల ఆకృత్యాల నిరోధక చట్టం, మహిళా చట్టాలు, భూమి హక్కులపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా చట్టాలపై అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా అనేక కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా బాధ్యులకు సూచించారు. కాగా పామిడి మండలం నుంచి వాల్మీకి గోపాల్, రాయదుర్గం నుంచి బాబును రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి లంకపల్లి ఎంకోజీ, దేవరపల్లి రమేష్, నంద్యాల జిల్లా, డోన్ సమన్వయకర్త పులి దామోదర్, నెల్లూరు జిల్లావాసులు మురళీకృష్ణ, మనోహర్, స్థానికులు మనవల ఆంజనేయులు, హుసేన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్‌బాబు

వైసిపి హయాంలో ప్రతి కుటుంబానికీ 'సంక్షేమం'

తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, వైసిపి నాయకుడు వెన్నపూస రవీంద్రరెడ్డితో కలిసి శనివారం అనంతపురం రూరల్ మండలం గొల్లపల్లి, కామారుపల్లి, బీసీ కాలనీ, మటన్ మార్కెట్, వైయస్సార్ కాలనీ, కురుగుంటలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో ఐదేళ్లపాటు ప్రతి కుటుంబాన్ని ఆదుకున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అమ్మఒడి, ఆసరా, చేయూత, వృద్ధాప్య పింఛను, నేతన్న నేస్తం, రైతన్నకు భరోసా వంటి పథకాలతో మనందరికీ తోడుగా నిలబడ్డాడన్నారు. 130 సార్లు బటన్ నొక్కి 2 లక్షల 60 వేల కోట్ల రూపాయలు మన బ్యాంకు ఖాతాల్లో వేశాడు. ఆయన మన మీద చూపిన ప్రేమకు మనం కూడా రెండుసార్లు బటన్ నొక్కాలి. ఎంపీ అభ్యర్థిగా శాంతమ్మ అక్కను, ఎంఎల్‌ఎ అభ్యర్థిగా నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాగా అవినీతి కేసుల్లో కూరుకుపోయిన చంద్రబాబు జైల్లో ఉండాలని, పూటకో పార్టీ మారే పవన్ కళ్యాణ్ సినిమాల్లో వేషాలు వేసుకోవాలన్నారు. టిడిపి నాయకుల ఇళ్ల వద్దకు వెళ్లి పథకాలు అడిగే రోజులు పోయాయన్నారు. నేడు ప్రజల కాళ్ల వద్దకే పథకాలు వస్తున్నాయన్నారు. అందుకే పరిటాల సునీత సొంత మండలం రామగిరిలో 9 ఉంటే ఏడు పంచాయతీలు తాము గెలిచామన్నారు. పరిటాల రవి హయాంలో మూతపడిన రామగిరి బంగారు గనులను తెరిపించి 3 వేల మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్ పవర్ ప్రాజెక్టులను మంజూరు చేయించామన్నారు. వీటిల్లోనూ 3 వేలమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు వివరించారు. కావున వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు.

ప్రచారంలో మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
ఆదివారం 21 ఏప్రిల్ 2024

చంద్రబాబు సమక్షంలో మాజీ ఎమ్మెల్యే టిడిపిలో చేరిక

చంద్రబాబుతో గుత్తా వెంకటనాయుడు, శ్రావణిశ్రీ, నాయకులు

పుట్లూరు : టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో మండలంలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే గుత్తా వెంకటనాయుడు శనివారం ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈయనతోపాటు బుక్కరాయసముద్రం మండలం రేకులకుంట గ్రామానికి చెందిన వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాకే రామకృష్ణ కనేకల్లు వద్ద చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో శింగనమల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, జిసి.బాబు, గోవర్ధన్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దు చెక్‌పోస్ట్ తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ అమిత్‌బర్దర్

రాయదుర్గం : గుమ్మగట్ట మండలం కెపి దొడ్డి, కెపి కుంట వద్ద ఏర్పాటు చేసిన కర్ణాటక రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును ఎస్పీ అమిత్ బర్దర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వాహనాల రాకపోకల తనిఖీ వివరాల నమోదును పరిశీలించారు. అనంతరం గుమ్మగట్ట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుంచి రాష్ట్రంలోకి వచ్చే ప్రతి ఒక్క రహదారిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. ముఖ్యంగా వాహనాల్లో మద్యం, డబ్బు, ఎన్నికల తాయిలాలు తీసుకురాకుండా నిఘా ఉంచాలని ఆదేశించారు. వాహనాల తనిఖీ సీజర్స్ సంఖ్యను పెంచాలన్నారు. పోలీస్‌స్టేషన్‌లో పెండింగ్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఎన్నికలు ముగిసేంత వరకూ హింస, అల్లర్లకు తావు లేకుండా చూడాలన్నారు. రౌడీషీటర్లపై నిఘా ఉంచాలన్నారు. సమస్యాత్మక గ్రామాలను తరచూ సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు, గుమ్మగట్ట ఎస్ఐ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా

ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

మహిళలకు నమస్కరిస్తున్న వై.మధుసూదన్‌రెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం విడపనకల్ మండల పరిధిలోని పాల్తూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమై గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నీటి వసతి సరిగ్గా లేదని, రోడ్లు, డ్రెయినేజీలు, పారిశుధ్యంలోపం వంటి సాస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతిఇంటికీ కొళాయి ఇస్తామని చెప్పింది.. ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల పట్ల నిర్లక్ష్యం చేస్తూ సర్పంచులకు నిధులు ఇవ్వక అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా సమస్యలు సమస్యలు తీర్చాలంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. తనను గెలిపించిన దర్వాత రెండేళ్లలో సమస్యలు పరిష్కరించలేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజలతో కలిసి పోరాడుతానని ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, ఉపాధి కూలీలకు రోజుకు రూ.400, ఒక్కో మహిళకు ఏడాదికి రూ.8,333, రూ.2లక్షల రైతు రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర, కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య వంటి పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సొంత డివిజన్ నుంచే 'అనంత' పతనం

టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

మాట్లాడుతున్న టిడిపి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకట్రామిరెడ్డి పతనం ఆయన సొంత డివిజన్ నుంచే ప్రారంభమైందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శనివారం అనంతపురంలోని 16వ డివిజన్‌కు చెందిన మాజీ కార్పొరేటర్ రహమత్‌బీతోపాటు పలువురు వైసీపీని వీడి టిడిపిలో చేరారు. వీరికి దగ్గుపాటితోపాటు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా కో-ఆర్డినేటర్ కోవెలమూడి నాని కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆమె నివాసంలో చంద్రబాబు జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కోశారు.

దగ్గుపాటి సతీమణి ప్రచారం

దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో 17వ డివిజన్‌లో, 1వలోని డివిజన్ మహాత్మా గాంధీ కాలనీలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలతతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా టిడిపి నాయకులు నాగరాజు, విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో 45 కుటుంబాలు టిడిపిలో చేరాయి.

చంద్రబాబును కలిసిన దగ్గుపాటి

జిల్లా పర్యటనలో ఉన్న చంద్రబాబును కణేకల్ క్రాస్ వద్ద ఏర్పాటు చేసిన విడిది పాయింట్‌లో దగ్గుపాటి ప్రసాద్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణతో కలిసి కేక్ కోశారు. అలాగే నగరంలోని దగ్గుపాటి ప్రసాద్ కార్యాలయంలో కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ చంద్రబాబు వచ్చే ఏడాది ముఖ్యమంత్రి హోదాలో పుట్టినరోజును జరుపుకుంటారన్నారు. ఆయన ముఖ్యమంత్రి కావడం రాష్ట్రానికి చాలా అవసరమన్నారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి నాయకులు స్వరూప, లింగారెడఇడ, ముక్తియార్, కొండవీటి సుధాకర్‌నాయుడు, బుగ్గయ్యచౌదరి, దేవళ్ల మురళి, సంగా తేజస్విని, ముక్తయార్, అయేషా, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన నూర్‌బాషా దూదేకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు

నూర్‌బాషా దూదేకుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, అనంతపురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహమ్మద్ టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతపురం అర్బన్ టిడిపి అభ్యర్థి దగ్గుబాటిప్రసాద్ విజయానికి సహకరించాలని నూర్ మహమ్మద్‌కు చంద్రబాబు సూచించారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి : పయ్యావుల

ప్రచారం చేస్తున్న పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-వజ్రకరూరు

తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కూడేరు మండల పరిధిలోని ముద్దలాపురంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్నారు. అందుకోసమే కేంద్రంలో ఉన్న బిజెపితో జతకట్టాల్సి వచ్చిందని వివరించారు. మరోవైపు రాష్ట్రాన్ని సిఎం జగన్ మద్యం మయం చేశారన్నారు. అలాగే సంక్షేమం పేరుతో ఒక చేత్తో ఇస్తూనే, మరోచేత్తో రెట్టింపు స్థాయిలో వివిధ రకాల ధరలు, పన్నులు పెంచి లాగేస్తున్నారని ఆరోపించారు. కావున రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ప్రాతినిధ్యం

నామమాత్రమే..!

"మహిళల పరుషులతో సమానం.. వారు ఎందులోనూ తీసిపోరు.. అన్నింట్లోనూ వారికి సమాన హక్కులు కల్పించాలి" ... తరచూ ఈ ప్రసంగాలను మనం వింటూనే ఉంటాం. ఇలాంటివి ఎక్కువగా రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు చెబుతుంటారు. వారి మాటలు కోటలు దాటుతుంటే, మహిళ మాత్రం రాజకీయంగా ఇంటి గడప దాటడం లేదు. జిల్లాలో వారి రాజకీయ ప్రాధాన్యతను చూస్తే ఇట్టే అర్థం అవుతుంది. చట్ట సభల్లో వారి ప్రాతినిధ్యం అంతంతమాత్రంగానే ఉంది. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు రెండెంకల సంఖ్యకు మించి లేరంటే వారి ప్రాధాన్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒకరిద్దరు మహిళా నాయకులతోనే ఆయా పార్టీలు కాలం వెల్లదీస్తున్నాయి.

ప్రజాశక్తి-అనంతపురం

- జిల్లాలో ఎమ్మెల్యేలుగా మహిళల సంఖ్య తక్కువే
- ఇప్పటి వరకూ 8 మంది ఎన్నిక
- 6 నియోజకవర్గాల్లో ఒక్కసారీ లేదు
- పురుషులతో పాటు దక్కని ప్రాధాన్యత

ఎం.లక్ష్మీదేవమ్మ

శమంతకమణి

రుక్మిణీదేవి

పరిటాల సునీత



అనంతపురం జిల్లాలో 1952 నుంచి ఎన్నికలు ప్రారంభం అయ్యాయి. 14 నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు జరుగుతూ వస్తున్నాయి. 1952 నుంచి ఇప్పటి వరకు అనేక పార్టీలు ఎన్నికల్లో తలపడ్డాయి. హేమాహేమీలు పోటీలో నిలిచి విజయం సాధించారు. అయితే ఇదంతా పురుషులతోనే ఆగిపోయింది. జిల్లా రాజకీయాల్లో మహిళ పాత్ర ఏమిటని చూస్తే నామమాత్రంగానే కన్పిస్తుంది. 14 నియోజకవర్గాల పరిధిలో ఒక్కో నియోజకవర్గానికి 14 నుంచి 18 సార్లు ఎన్నికల జరగ్గా ఇప్పటి వరకు కేవలం 14 సార్లు మాత్రమే మహిళా ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. వీరిలో కూడా ముగ్గురు మహిళలు మూడు పర్యాయాలు ఎన్నికయ్యారు. అంటే జిల్లా నుంచి అసెంబ్లీలోకి అడుగుపెట్టిన మహిళల కేవలం 10 మంది మాత్రమే. జిల్లా నుంచి 197 మంది పురుషులు ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీకి వెళ్లగా, మహిళలు కేవలం 13 సార్లు మాత్రమే వెళ్లారు.

ఆరు నియోజకవర్గాల్లో మహిళా ప్రాతినిధ్యమే లేదు

జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు మహిళా ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యమే లేదు. రాయదుర్గం, ఉరవకొండ, తాడిపత్రి, అనంతపురం, పుట్టపర్తి (గతంలో గోరంట్ల, నల్లమాడతో కలిపి), కదిరి నియోజకవర్గాల్లో ఒక్కసారి కూడా మహిళా ఎమ్మెల్యే ఎన్నిక కాలేదు. ఇందులో రాయదుర్గంలో 17, ఉరవకొండలో 13, తాడిపత్రిలో 15, అనంతపురంలో 17, ఉమ్మడి పుట్టపర్తికి 25, కదిరిలో 15 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ నియోజకవర్గాల్లో మహిళలకు ఆయా పార్టీలు కనీస ప్రాతినిధ్యం కూడా కల్పించలేదు. ఓడిపోయిన వారి జాబితాలో కూడా మహిళలు లేకపోవడం గమనార్హం. శింగనమల, కళ్యాణదుర్గం, గుత్తి, రాప్తాడు, మడకశిర, హిందూపురం, పెనుకొండ, ధర్మవరం నియోజకవర్గాల్లో మహిళలు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

మహిళా ప్రజాప్రతినిధులు వీరే..

ఉమ్మడి జిల్లా నుంచి 10 మంది మహిళలు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీరిలో శింగనమల నియోజకవర్గం నుంచి శమంతకమణి 1989లో కాంగ్రెస్ అభ్యర్థిగా, బి.రుక్మిణిదేవి 1978లో జనతాపార్టీ నుంచి, 2014లో యామినీబాల టిడిపి నుంచి, 2019లో జొన్నలగడ్డ పద్మావతి వైసిపి నుంచి గెలుపొందారు. వీరిలో శమంతకమణి, రుక్మిణిదేవి మంత్రులుగా పని చేయగా, యామినీబాల విప్‌గా పని చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి 1972, 1989లో ఎం.లక్ష్మిదేవి కాంగ్రెస్ పార్టీ నుంచి, 1999లో ఎ.శారదాంబ టిడిపి నుంచి, 2019లో ఉషశ్రీచరణ్ వైసిపి నుంచి ఎన్నికయ్యారు. వీరిలో లక్ష్మిదేవి, ఉషశ్రీచరణ్ మంత్రిగా పని చేశారు. రాప్తాడు నియోజకవర్గానికి రెండు సార్లు ఎన్నికలు జరగ్గా రెండుసార్లు పరిటాల సునీత టిడిపి తరుపున పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈమె ఒకసారి పెనుకొండ ఉప ఎన్నికలోనూ గెలుపొందారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మంత్రిగా పని చేశారు. 2004లో గుత్తి నుంచి ఎన్.లీలావతి, 1962లో మడకశిర, 1955లో హిందూపురం నుంచి రుక్మిణిదేవి, 2004లో ధర్మవరం నుంచి జి.జయలక్ష్మమ్మ విజయం సాధించారు.

శింగనమల, కళ్యాణదుర్గం బెటర్

జిల్లాలో మహిళా ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యాన్ని చూస్తే శింగనమల నియోజకవర్గం మేలనే చెప్పాలి. ఇక్కడి నుంచి నలుగురు మహిళలు ఎన్నికయ్యారు. వీరిలో ఇద్దరు మంత్రులుగానూ, ఒకరు విప్‌గాను పని చేసి గుర్తింపు తెచ్చుకున్నారు. తరువాత స్థానంలో కళ్యాణదుర్గం ఉంది. ఇక్కడి నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. ఒకరు రెండు సార్లు గెలిచి మంత్రిగానూ పని చేశారు. గత ఎన్నికల్లో గెలిచిన ఉషశ్రీచరణ్ కూడా మంత్రిగా పని చేశారు. ఇక రాప్తాడు నుంచి ఒకరు రెండు పర్యాయాలు ఎన్నికయ్యారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో పరిటాల సునీత మంత్రిగా పని చేశారు. గుత్తి నుంచి ఒకరు, మడకశిర నుంచి ఒకరు, పెనుకొండ నుంచి ఒకరు, ధర్మవరం నుంచి ఒకరు ఎన్నికయ్యారు.

మంత్రులుగా రాణింపు

జిల్లా నుంచి తక్కువ సంఖ్యలో మహిళలు అసెంబ్లీకి ఎన్నికైనా వారి ప్రభావం ఆయా నియోజకవర్గాల్లో ఎక్కువగా ఉంది. శింగనమల, కళ్యాణదుర్గం, రాప్తాడు నియోజక వర్గాల నుంచి ఎన్నికైన శమంతకమణి, రుక్మిణిదేవి, పరిటాల సునీత, ఉషశ్రీచరణ్ మంత్రులుగా పని చేసి వారి ప్రత్యేకతను చాటుకున్నారు. అవకాశం ఇస్తే తాము పరిపాలనను పురుషులతో పాటి చేస్తామని నిరూపించారు. నియోజకవర్గాల అభివృద్ధితో పాటు రాష్ట్ర వ్యాప్తంగానూ వీరు గుర్తింపు తెచ్చుకున్నారు.

యామినీబాల

జి.జయలక్ష్మమ్మ

లీలావతి

ఈసారి బరిలో పలువురు మహిళలు

2024 సార్వత్రిక ఎన్నికల్లో పలు నియోజకవర్గాల నుంచి మహిళలు పోటీ పడుతున్నారు. ఇందులో అధికార వైసిపి నుంచి హిందూపురం దీపిక, పెనుకొండ నుంచి ఉషశ్రీచరణ్, ఇక టిడిపి నుంచి శింగనమల నబండారు శ్రావణిశ్రీ, పెనుకొండ సవితమ్మ, రాప్తాడు నుంచి పరిటాల సునీత, పుట్టపర్తి పల్లె సింధూర రెడ్డి పోటీ చేస్తున్నారు.

ఉషశ్రీచరణ్

పద్మావతి

జిల్లా నుంచి ఎన్నికైన మహిళా ఎమ్మెల్యేలు

నియోజకవర్గం	ఎన్నికైన అభ్యర్థి	సం॥	పార్టీ
శింగనమల	బి.రుక్మిణిదేవి	1978	జనతాపార్టీ
	శమంతకమణి	1989	కాంగ్రెస్
	యామినీబాల	2014	టిడిపి
కళ్యాణదుర్గం	ఎం.లక్ష్మిదేవి	1972	కాంగ్రెస్-ఐ
	ఎం.లక్ష్మిదేవి	1989	కాంగ్రెస్
	ఎ.శారదాంబ	1999	టిడిపి
రాప్తాడు	పరిటాల సునీత	2009	టిడిపి
	పరిటాల సునీత	2014	టిడిపి
పెనుకొండ (ఉ.ఎ)	పరిటాల సునీత	2005	టిడిపి
గుత్తి	ఎన్.లీలావతి	2004	కాంగ్రెస్
మడకశిర	రుక్మిణిదేవి	1962	కాంగ్రెస్
హిందూపురం	రుక్మిణిదేవి	1955	కాంగ్రెస్
ధర్మవరం	జి.జయలక్ష్మమ్మ	2004	టిడిపి
కళ్యాణదుర్గం	ఉషశ్రీచరణ్	2019	వైసిపి
శింగనమల	జొన్నలగడ్డ పద్మావతి	2019	వైసిపి

'సంక్షేమ' ప్రభుత్వాన్ని ఆదరించాలి : విశ్వ

కరపత్రాలు అందజేస్తున్న విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉరవకొండలోని 10వవార్డు, విడపనకల్ మండల పరిధిలోని పోలికి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల్లో సిఎం జగన్ పాలన పట్ల సంతృప్తి ఉందన్నారు. ఏఇంటికి వెళ్లి వారు పలుకుతున్న స్వాగతమే ఇందుకు నిదర్శనమన్నారు. ఒక్క ఉరవకొండ నియోజకవర్గంలోనే రూ.3వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. పట్టణంలో వేలాదిమందికి ఇళ్లస్థలాలు, ఇండ్లు మంజూరు చేయించామన్నారు. తాగునీటి సమస్య తీర్చేందుకు కృషి చేస్తున్నామనాన్రు. పులికి గ్రామంలో దాదాపు రూ.18 కోట్ల సంక్షేమానికి అందించామన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని పిలుపునిచ్చారు. పయ్యావుల కేశవ్ 30 ఏళ్ల రాజకీయాల్లో ఉన్నా నియోజకవర్గానికి చేసింది శూన్యమన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో టిడిపికి మరోసారి గట్టిగా బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాగా ఈనెల 22వతేదీ సోమవారం తన నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరన్న, కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, హనుమంతు, దేవేంద్ర, భరత్‌రెడ్డి, గాజుల పెద్ద వెంకటేశులు, చిన్న వెంకటేశులు, మాధవరెడ్డి, నాగిరెడ్డి, వరదారెడ్డి, ఉమాశంకర్, అంపయ్య, సురేష్‌యాదవ్, ప్రసాద్, వెలుగొండ ఓబయ్య, నీలప్ప, తదితరులు పాల్గొన్నారు.

వైసిపితోనే మైనార్టీల అభివృద్ధి : 'అనంత'


పార్టీలోకి చేరిన వారితో అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

వైసిపితోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని 2వరోడ్డుకు చెందిన టిడిపి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి జైన్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చాంద్‌బాషాతోపాటు పలువురు ముస్లిములు వైసిపిలో చేరారు. వీరికి అనంత వెంకటరామిరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు మైనార్టీలను కేవలం ఓటుబ్యాంకుగా చూస్తూ వారి వెనుకబాటుకు కారణమయ్యారన్నారు. అందుకే చంద్రబాబు మైనార్టీ ద్రోహిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్య, ఉద్యోగ అవకాశాల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించాలని గుర్తు చేశారు. వీటితోపాటు అనేక పథకాలను అందించారన్నారు. ఇదే తరహాలోనే మైనార్టీలకు సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారన్నారు. అధికారం కోసం బిజెపితో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు మరోసారి మైనార్టీలను మోసగించేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీలోకి చేరిన జైన్, చాంద్‌బాషా మాట్లాడుతూ ముస్లిములకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన దివంగత నేత వైఎస్ఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న ఆయన తనయుడు జగన్ కూడా పెద్దపీట వేస్తున్నారన్నారు. అంతేగాకుండా మతతత్వ పార్టీ బిజెపితో పొత్తు పెట్టుకున్న టిడిపిని వీడి వైసిపిలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, కాగజ్ ఘర్ రిజ్వాన్, సైఫుల్లాబేగ్, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే డీజిల్‌షెడ్‌లో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి ఆర్‌ఎస్‌లోని రైల్వే డీజిల్ లోకోషెడ్‌లో టిడిపి నాయకులు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ సోదరుడు నారాయణతోపాటు నాయకులు షెడ్డులోని వివిధ విభాగాల్లో రైల్వే అధికారులు, కార్మికులను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని పట్టణంలోని పట్టణంలోని టిడిపి కార్యాలయంలో కేక్ కోసి పంచిపెట్టారు. తర్వాత మండలంలోని బసినేపల్లి గ్రామంలో టిడిపి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రామాంజి, నాగరాజు సమక్షంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు చెందిన పలు కుటుంబాలు టిడిపిలో చేరాయి. వీరికి నారాయణ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంకు అధ్యక్షులు అబ్దుల్ జిలాన్, సర్పంచి భరత్‌కుమార్, ఎంపిటిసి జె.నారాయణస్వామి, నాయకులు రామచంద్రయాదవ్, చిన్నరెడ్డియాదవ్, ఎ.వెంకటరాముడు, ఎంకె.చౌదరి, పి.నారాయణ స్వామి, పి.రవితేజ, పిల్లేల్లి కృష్ణయ్య, బర్దివలి పాల్గొన్నారు.

పామిడి : పట్టణంలోని 3వ వార్డులో టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌కు మద్దతుగా యువ నాయకులు గుమ్మనూరు ఈశ్వర్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. కాగా పెరుమాళ్ల జీవానందరెడ్డిని అనంతపురంలోని స్వగృహంలో కలిసి గుమ్మనూరు జయరామ్ గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాసరెడ్డి, ముసిలి రెడ్డి,గౌస్, బొమ్మ మోహన్, నిమ్మకాయల శీన, నిమ్మకాయల ప్రసాదు, రామకృష్ణ, శివ, సత్య,అనుంపల్లి శివ, తిమ్మప్ప, కొండాపురం శీన, దేవరపల్లి అర్జున్, అనిల్, బాబు, తదితరులు పాల్గొన్నారు.